


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
సంపుటి: 5 సంచిక: 207, పేజీలు - 08
శుక్రవారం, జనవరి 9, 2026 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




## ప్రజల ఉపాధిపై
# కార్పొరేట్ కుట్ర

**- మోదీ ప్రభుత్వంపై రేవంత్ సంచలన ఆరోపణలు**

- బీజేపీకి 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేసేవారని ఆరోపణ
- కాంగ్రెస్ అప్రమత్తం చేయడంతో బీజేపీ 240 సీట్ల వద్ద ఆగిపోయిందని వెల్లడి
- మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తానంటే అంగీకరించేది లేదన్న ముఖ్యమంత్రి

**2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి 400 సీట్లు గెలుచుకుని ఉంటే రాజ్యాంగాన్నే మార్చివేసేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. మెజారిటీ ఉందన్న కారణంతో నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరిస్తే అంగీకరించేది లేదని ఆయన స్పష్టం చేశారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పేదలపై కక్షతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మార్చుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దేశంలో బడాకంపెనీలకు మేలు చేసి ప్రజలతో వెట్టిచాకిరీ రోజులు తిరిగి తీసుకొచ్చేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఉపాధీ హామీ పేరు మార్పు వెనకాల కార్పొరేట్ కుట్ర దాగి ఉందని అన్నారు. కేంద్ర చేస్తున్నది వికసిత భారత్ కాదని సంక్షభ భారత్ దిశగా నడిపిస్తోందని అన్నారు. బడా కంపెనీలకు మేలు చేసేలా చట్టంలో మార్పులు చేశారని అన్నారు. గాంధీభవన్‌లో గురువారం జరిగిన పీసీసీ, పీఏసీ విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు, సీనియర్ నేతలు మాట్లాడారు. కేంద్రం విధానాలపై ఫైర్ అయ్యారు. పేదలపై కక్షతో మహాత్మగాంధీ పేరు ఉన్న పథకానికి పేరు

2లో..



## బెంగాల్‌లో దుమారం

- ఐ-ప్యాక్ డైరెక్టర్ ప్రతీక్ జైన్ నివాసంలో ఈడీ సోదాలు
- సోదాల సమయంలో ప్రతీక్ జైన్ నివాసానికి వచ్చిన మమతా బెనర్జీ
- మమతా పోలీసు అధికారులతో వచ్చి కీలక డాక్యుమెంట్లు తీసుకెళ్లారని ఈడీ ఆరోపణ



**కోల్‌కతా (ప్రశ్న న్యూస్)** కోల్‌కతాలో గురువారం ఈడీ దాడులు చేయడంతో హైడ్రామా చోటుచేసుకుంది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేరుగా రంగంలోకి దిగడం, రహస్యంగా కార్యాలయాల్లోకి ప్రవేశించడం వంటి పరిణామాలు రాజకీయ వర్గాల్లో తీవ్ర సంచలనం రేపాయి. ఒక ప్రైవేట్ సంస్థ కార్యాలయంలో సోదాలు జరుగుతుండగా స్వయంగా ముఖ్యమంత్రి అక్కడికి చేరుకోవడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

### ఐ-పాక్ ప్రతినిధులపై ఈడీ దాడులు

తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఎన్నికల వ్యూహకర్తగా పనిచేస్తున్న ఐ-పాక్ అధినేత ప్రతీక్ జైన్ నివాసం, కార్యాలయాలపై ఈడీ అధికారులు ఏకకాలంలో

2లో..

# పర్యాటకమే గేమ్ ఛేంజర్

## - ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్రంలో అన్ని రంగాల పురోగతి పైన దృష్టి సారించారు. ముఖ్యంగా ఏపీలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఏపీ పురోగతి కోసం ముఖ్యంగా పర్యాటక రంగ అభివృద్ధి కోసం పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపైన చర్చించిన అనంతరం సీఎం చంద్రబాబు తాజా రాజకీయ పరిణామాలపైన మంత్రులతో సంభాషించారు.

### పర్యాటక రంగం ఒక గేమ్ చేంజర్

ఈ సందర్భంగా మాట్లాడిన చంద్రబాబు జలరవాణాను పెంపొందించుకోవటం ద్వారా లాజిస్టిక్స్ లో ప్రపంచ స్థాయిలో పోటీ పడాలని చంద్రబాబు అన్నారు. దీనివల్ల రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని పేర్కొంటూ, అన్ని తీర ప్రాంత జిల్లాలలో ఒక్కో పోర్టు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాదు పర్యాటక రంగాన్ని గేమ్ చేంజర్ అని అభివర్ణించిన చంద్రబాబు చీరాలలో పర్యాటకాన్ని మరింత ప్రోత్సహించి సూర్యలంక లో మూడు



కొత్త హెూటల్స్ కు ఆమోదం తెలిపారు.

### ఫెర్రో అల్లాయిస్ యూనిట్లకు ఏడాది పాటు విద్యుత్ రాయితీ

రాష్ట్రంలో 70 వేల మందికి ఉపాధి కల్పిస్తున్న ఫెర్రో అల్లాయిస్ యూనిట్లకు ఏడాది పాటు విద్యుత్ రాయితీలను ప్రకటించారు. గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో విధించిన

2లో..

## డ్వాక్రా వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచింది

**- గుంటూరులో సరస్ మేళాను ప్రారంభించిన సీఎం చంద్రబాబు**

2లో..



## చైనా మాంజాపై ఉక్కుపాదం

**- రూ. 1.24 కోట్ల అక్రమ నిల్వల గుర్తింపు, 143 మంది అరెస్టు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) భాగ్యనగరంలో సంక్రాంతి పండగ వేళ ఆకాశంలో పతంగుల సందడి మొదలవుతుంది. అయితే ఈ సందడి వేళ ప్రాణాంతకమైన చైనా మాంజాపై పోలీసులు యుద్ధం ప్రకటించారు. నగర వ్యాప్తంగా నిర్వహించిన భారీ ఆపరేషన్‌లో సుమారు 1.24 కోట్ల రూపాయల విలువైన నిషేధిత మాంజాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పక్షులు, జంతువులతోపాటు మనుషుల ప్రాణాలకు కూడా ఈ దారం తీవ్ర ముప్పుగా మారుతున్న వేళ హైదరాబాద్ పోలీసులు ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. విశ్వసనీయమైన సమాచారం

2లో..

## కేసీఆర్‌తో మంత్రులు
# కొండా సురేఖ, సీతక్క

**- మేడారం జాతరకు ఆహ్వానం**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో అత్యంత వైభవంగా జరిగే మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర సందర్భంగా రాష్ట్ర రాజకీయాల్లో ఒక ఆసక్తికరమైన మరియు ఆహ్లాదకరమైన దృశ్యం చోటుచేసుకుంది. రాజకీయ విభేదాలను పక్కన పెట్టి, సంప్రదాయానికి పెద్దపీట వేస్తూ రాష్ట్ర మంత్రులు సీతక్క , కొండా సురేఖలు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఫామ్‌హౌస్‌లో కలిసి జాతరకు ఆహ్వానించారు. ఈ భేటీ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

### కేసీఆర్ దంపతులకు సాదర ఆహ్వానం

ప్రపంచంలోనే అతిపెద్ద ఆదివాసీ జాతరగా గుర్తింపు పొందిన మేడారం జాతరకు రావాల్సిందిగా మంత్రులు

2లో..

## అమెరికా నౌకలను ముంచేస్తాం

**- రష్యా ఎంపీ వార్నింగ్**

2లో..



## చంద్రబాబే
# సీమ విలన్

- రేవంత్ తో చంద్రబాబు రహస్య ఒప్పందం
- రాయలసీమ లిఫ్ట్ ఆపి సీమకు చంద్రబాబు అన్యాయం
- ఎలాంటి అనుమతు లేకుండా తెలంగాణలో ప్రాజెక్టులు



అమరావతి (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో కుమ్మక్కై ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యంగా రాయలసీమకు తీరని అన్యాయం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ అధినేత జగన్ మండిపడ్డారు. తన స్వార్ధ రాజకీయాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు

2లో..

## ఖాళీ అవుతున్న
# హైదరాబాద్

**- కిటకిటలాడుతున్న రైల్వే స్టేషన్లు**



సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో పాఠశాలలు, కళాశాలలకు సంక్రాంతి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో హైదరాబాద్ లో నివసిస్తున్న కుటుంబాలు పెద్ద సంఖ్యలో సొంతూళ్లకు పయనమవుతున్నాయి.

3లో..

## రేవంత్ రెడ్డి ఏం అన్నాడో
# నేనూ అదే అన్నాను

- రాహుల్ గాంధీ పప్పు కాదు, ముద్దపప్పు అని రేవంత్ రెడ్డి అన్నారన్న కేటీఆర్
- ఇప్పుడు నేనూ ముద్దపప్పు అన్నానని చెప్పిన కేటీఆర్
- రేవంత్ రెడ్డిని విమర్శించిన తర్వాత తనను అనాలన్న కేటీఆర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏమని సంబోధించారో, తాను అదే వ్యాఖ్య చేశానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ 'పప్పు' కాదని, 'ముద్దపప్పు' అని రేవంత్ రెడ్డి గతంలో అన్నారని, ఇప్పుడు తాను కూడా అదే పదం ఉపయోగించానని ఆయన స్పష్టం చేశారు. "రేవంత్ రెడ్డి అసెంబ్లీలో అసభ్యకర పదాలు మాట్లాడితే కోపం వచ్చి, నేను

3లో..

## జాగృతి బలోపేతంపై కవిత కసరత్తు

**- సమస్యల వారీగా 32 కమిటీల ఏర్పాటు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య మార్పులు చోటుచేసుకుంటున్నాయి. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన సంస్థను స్వతంత్ర రాజకీయ శక్తిగా మార్చే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం రాత్రి ఎజెండా కమిటీ సభ్యులతో నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్‌లో ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. కేవలం ఒక సాంస్కృతిక సంస్థగా కాకుండా, తెలంగాణ సమగ్ర అభివృద్ధికి రోడ్‌మ్యాప్ రూపొందించే రాజకీయ పార్టీగా జాగృతి రూపాంతరం

2లో..

# కాంగ్రెస్, బీఆర్ఎస్ తోడు దొంగలు

**- కృష్ణా జలాల అంశంపై బండి సంజయ్ ఫైర్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో అప్పటికే నిర్మాణంలో ఉన్న నీటి ప్రాజెక్టులకు అభ్యంతరం చెప్పకూడదని ఉందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. నీటి పంపకాల విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య జరుగుతున్న వాగ్యుద్ధం నేపథ్యంలో ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ, కృష్ణా జలాల్లో తెలంగాణకు 571 టీఎంసీలు రావాల్సి ఉండగా, కేవలం 299 టీఎంసీలకు మాత్రమే అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందుకు అంగీకరించారని ప్రశ్నించారు. కృష్ణా జలాల విషయంలో కేసీఆర్ ప్రజలను పదేపదే మోసం చేశారని ఆయన ఆరోపించారు. పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలించినప్పుడు ఎవరూ స్పందించలేదని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి నదీ జలాల అంశాన్ని తెరపైకి తెచ్చాయని ఆయన అన్నారు. కృష్ణా జలాల్లో

2లో..

# డ్వాక్రా వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచింది

అమరావతి (ప్రశ్న న్యూస్) మహిళలు ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడాలనే సదుద్దేశంతో 30 ఏళ్ల క్రితం తాను ప్రారంభించిన డ్వాక్రా (పొదుపు సంఘాల) వ్యవస్థ, నేడు దేశానికే ఆదర్శంగా నిలిచిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పొదుపు సంఘాల ద్వారా మహిళలు సాధించిన ఆర్థిక స్వావలంబన చూస్తుంటే తనకు ఎంతో గర్వంగా ఉందని ఆయన పేర్కొన్నారు. గురువారం గుంటూరులో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'సరస్ మేళా 2026'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు.అనంతరం జరిగిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "డ్వాక్రా సంఘాలను చూస్తే నా గుండె గర్వంతో ఉప్పొంగుతుంది. 30 ఏళ్ల క్రితం మహిళలు సమావేశాల కోసం బయటకు వస్తే ఎగతాళి చేసిన వారే, ఇప్పుడు వారి ప్రగతిని చూసి అభినందిస్తున్నారు. ఈ రోజు డ్వాక్రా సంఘాలు తిరుగులేని వ్యవస్థగా రికార్డు సృష్టించాయి. రాష్ట్రంలో కోటీ 13 లక్షల మంది డ్వాక్రా మహిళలు రూ. 26 వేల కోట్ల నిధిని, రూ. 5,200 కోట్ల కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేసుకోవడం వారి పట్టుదలకు నిదర్శనం. 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే రూ. 46,590 కోట్ల బ్యాంకు రుణాలు పొందారంటే వారి ఆర్థిక క్రమశిక్షణ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు" అని వివరించారు. ఈ ప్రదర్శన మినీ ఇండియాను తలపిస్తోందని, పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. దేశ రాజధానిలో జరిగే ఇలాంటి కార్యక్రమాన్ని రాష్ట్రానికి తీసుకొచ్చిన కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను చంద్రబాబు అభినందించారు.

### ఆడబిడ్డలతో టీడీపీకి ప్రత్యేక అనుబంధం

తెలుగుదేశం పార్టీకి ఆడబిడ్డలతో ఉన్నది ప్రత్యేక అనుబంధమని చంద్రబాబు గుర్తుచేశారు. స్వర్గీయ ఎన్టీఆర్ ఆనాడే మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని, వారి ఉన్నత విద్య కోసం తిరుపతిలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు.

తాను ముఖ్యమంత్రి అయ్యాక డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించానన్నారు. రాష్ట్రంలో 89 లక్షల మంది డ్వాక్రా, 24 లక్షల మంది మెప్మా సంఘాల సభ్యులున్నారని తెలిపారు. తాను ఇచ్చిన ఐటీ పిలుపుతో ఎంతోమంది ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని, ఇప్పుడు ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఇప్పటికే 93 వేల మంది సూక్ష్మ, చిన్న తరహా పారిశ్రామికవేత్తలుగా మారారని, డ్వాక్రా మహిళలు విదేశాలకు వెళ్లి శిక్షణ ఇచ్చే స్థాయికి ఎదిగారని కొనియాడారు.

### సంక్షమం, అభివృద్ధే లక్ష్యం

ముఖ్యమంత్రి అంటే పెత్తందారు కాదని, ప్రజలకు సేవ చేసే సేవకుడని చంద్రబాబు అన్నారు. తమ కూటమి ప్రభుత్వం సంక్షమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి పనిచేస్తోందని తెలిపారు. 'తల్లికి వందనం' కింద ఏటా రూ.10,090 కోట్లను 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేస్తామని, 'స్త్రీ శక్తి' పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని చెప్పారు. 'దీపం' పథకం కింద అర్హులైన ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తామన్నారు. 'సంజీవని' కార్యక్రమంతో రాష్ట్రంలోని ఐదు కోట్ల ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తామని, పేదరికం లేని సమాజ నిర్మాణమే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, స్త్రీ నిధి పథకం కింద డ్వాక్రా సంఘాలకు రూ. 1,375 కోట్ల చెక్కును, సెర్ప్ ద్వారా మరో రూ. 2,171 కోట్ల రుణాలను సీఎం పంపిణీ చేశారు. చేనేత వస్త్రాల స్టాల్స్‌ను సందర్శించిన ఆయన, తన అర్ధాంగి భువనేశ్వరి కోసం ఒక చీరను కొనుగోలు చేశారు. తన భర్త అనారోగ్యంతో బాధపడుతున్నాడని ఓ మహిళ విన్నవించుకోగా, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి తక్షణమే రూ. 6 లక్షలు మంజూరు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

# ప్రజల ఉపాధిపై కార్పొరేట్ కుట్ర

మార్చారని మండిపడ్డారు. రూల్స్ పేరుతో పథకానికి శాశ్వతంగా సమాధి కట్టేందుకు ప్లాన్ చేస్తున్నారని ఫైర్ అయ్యారు. అధికారం ఉందని మోదీ ఇష్టారీతిన పాలిస్తామంటే అంగీకరించేది లేదని రేవంత్ రెడ్డి అన్నారు. మెజార్టీ ఉంది కదా అని పేదలను అణచివేస్తామంటూ కాంగ్రెస్ చూస్తూ ఊరుకోబోదని వార్నింగ్ ఇచ్చారు. ఈ పథకం ప్రవేశ పెట్టిన తర్వాత చాలా మార్పులు వచ్చాయని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. గత ఎన్నికల్లో బీజేపీ నేతలు ప్రచారం చేసినట్టుగా 400 సీట్లు వచ్చి ఉంటే మాత్రం ఈపాటికి రాజ్యాంగాన్ని మార్చేసేవారని ఎద్దేవా చేశారు. కార్పొరేట్ సంస్థలకు లొంగిపోయి పేదలకు అన్యాయం చేస్తున్నారని దీన్ని గమనించే బీజేపీకి ఎక్కడ ఉంచాలో అక్కడ ఉంచారని చెప్పారు. రాష్ట్రాల్లో ఓడిపోతామని గ్రహించి ప్రతిపక్షల ఓట్లు తొలగించే కుట్రకు కూడా వెనుకాడటం లేదని అన్నారు. దేశంలో బడా కంపెనీలకు మేలు చేసి ప్రజలతో వెట్టిచాకిరీ రోజులు తిరిగి తీసుకొచ్చేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఉపాధీ హామీ పేరు మార్పు వెనుకలా కార్పొరేట్ కుట్ర దాగి ఉందని అన్నారు. కేంద్ర చేస్తున్నది వికసిత భారత్ కాదని సంక్షభ భారత్ దిశగా నడిపిస్తోందని అన్నారు. బడా కంపెనీలకు మేలు చేసేలా చట్టంలో మార్పులు చేశారని అన్నారు. గాంధీభవన్‌లో గురువారం జరిగిన పీసీసీ, పీఏసీ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు, సీనియర్ నేతలు మాట్లాడారు. కేంద్రం విధానాలపై ఫైర్ అయ్యారు. గ్రామీణ ప్రజలకు మరణ శాసనం రాసేలా మోదీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి పేరు మార్చి దాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కామెంట్ చేశారు. ప్రజలకు ఎంతో మేలు చేసే పథకం నుంచి మహాత్మ గాంధీ పేరు తీసేయడమే కాకుండా పని హక్కులు, నిధులు కుదించారని అన్నారు. ప్రజలకు పని కల్పించే పథకంలో పని మాయమైందని, ప్రజలకు సేవ చేసే అధికారులను కూడా తొలగించారని, ఇప్పుడు కేంద్రం ఇచ్చే నిధుల్లో కూడా కోత పెట్టారని మండిపడ్డారు. రాష్ట్రాలపై భారం మోపి ప్రజల ఉపాధికి గండి కొడుతున్నారని అన్నారు. అందుకే కేంద్రం తీసుకొచ్చిన నిర్ణయాలను వ్యతిరేకిస్తూ వేల గ్రామాల్లో తీర్మానాలు చేశారని వాటిని రాష్ట్రపతికి అందజేస్తామని తెలిపారు.

# చైనా మాంజాపై ఉక్కుపాదం

మేరకు నగరంలోని పలు గొదాములు, నిల్వ కేంద్రాలై మెరుపు దాడులు చేశారు. భారీ మొత్తంలో ఈ మృత్యు పాశాన్ని పట్టుకున్నారు.

### - పోలీసుల వేట; జోన్ల వారీగా రికార్డు స్థాయిలో కేసులు

నగరంలోని చైనా మాంజా విక్రయాలపై పోలీసులు జరిపిన దాడులు సంచలనం సృష్టించాయి. ఈ ఆపరేషన్‌లో భాగంగా ఇప్పటి వరకు మొత్తం 103కేసులు నమోదు కాగా, 143 మందిని పోలీసులు అదపులోకి తీసుకున్నారు. దాడుల్లో భాగంగా మొత్తం 5, 226 మాంజా బాబిన్లను సీజ్ చేసినట్టు అధికారులు వెల్లడించారు.

### నగరంలోని వివిధ ప్రాంతాల్లో నమోదైన కేసుల వివరాలు ఇలా ఉన్నాయి.

- సౌత్ వెస్ట్‌జోన్‌లో అత్యధికంగా 34 కేసులు నమోదు అయ్యాయి.
- సౌత్ జోన్‌లో 27 కేసులు నమోదు కాగా, ఈస్ట్ జోన్‌లో 18 కేసులు రిజిస్టర్ అయ్యాయి.
- సౌత్ ఈస్ట్ జోన్‌లో 9 కేసులు , సెంట్రల్, నార్త్ , వెస్ట్ జోన్‌లలో కలిపి 15 కేసులు నమోదు అయ్యాయి.

ఈ భారీ ఆపరేషన్‌లో హైదరాబాద్ సిటీ టాస్క్ ఫోర్స్ కీలక పాత్ర పోషించింది. కేవలం టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో 67 కేసులు నమోదు కాగా, 87 మందిని అరెస్టు చేసి రూ. 6.78 లక్షల విలువైన సరుకు స్వాధీనం చేసుకున్నారు.

### సీపీ సజ్జనార్ హెచ్చరిక

జనవరి 8న నిర్వహించిన ప్రెస్ మీట్‌లో హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఘాటున స్పందించారు. సంక్రాంతి అనేది ఆనందంగా జరుపుకోవాల్సిన పండుగని, అయితే ఈ వేడుక మరొకరి ప్రాణానికి ముప్పుగా పరిణమించకూడదని ఆయన వ్యాఖ్యానించారు. పర్యావరణానికి, జీవరాశికి హాని కలిగించే ఈ సింథటిక్ ధారంపై ప్రభుత్వం ఇప్పటికే సంపూర్ణ నిషేధం విధించినట్టు ఆయన గుర్తు చేశారు. నిషేధాజ్ఞలు అమలులో ఉన్నప్పటికీ, కొందరు వ్యాపారులు రహస్యంగా ఈ మాంజాను విక్రయించడంపై ఆయన ఆగ్రం వ్యక్తం చేశారు. ఎవరైనా చైనా మాంజాను విక్రయించినా, అక్రమంగా రవాణా చేసినా లేదా గోదాముల్లో నిల్వ చేసినా ఉపేక్షంచే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమించే వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తామని ఆయన గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. ఎన్ని ఆంక్షలు పెడుతున్నా సరే చైనా మాంజా వినియోగం ఆగకపోవడంతో పోలీసులు మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. చైనా మాంజా దారాన్ని అమ్మినా, కొన్నా సరే కేసులు పెడతామన్నారు. అలాంటి దారాలతో పతంగులు ఎగరేసినా శిక్షర్హులని అన్నారు. వాళ్లపై పీడీ యాక్ట్ ప్రయోగించే విషయాన్ని చర్చిస్తున్నామని పేర్కొన్నారు

### ఆన్‌లైన్ నిఘా - సైబర్ స్పేస్‌లో తనిఖీలు

దుకాణాల్లో తనిఖీలు ముమ్మరం కావడంతో, కొందరు అక్రమ వ్యాపారులు ఇప్పుడు ఆన్‌లైన్ వేదికలను వాడుకుంటున్నట్టు పోలీసులు గుర్తించారు.
ఈ కామర్స్ వెబ్‌సైట్, సోషల్ మీడియా వేదికల ద్వారా సాగే క్రయవిక్రయాలను అడ్డుకోవడానికి 24 గంటల పాటు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్టు కమిషన్ తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా మాంజాను కొనుగోలు చేసినా లేదా విక్రయించినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

### తల్లిదండ్రులకు సూచనలు- పిల్లల భద్రతే ముఖ్యం

చైనా మాంజా తయారీలో ప్లాస్టిక్, గాజు పెంకులు, మెటాలిక్ కోటింగ్ ఉపయోగిస్తారు.

ఈ లోహపు పూత వల్ల పతంగులు ఎగురవేసే సమయంలో విద్యుత్ తీగలకు దారం తగిలితే పిల్లకు విద్యుత్ షాక్ కొట్టే ప్రమాదం ఉందని సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే తల్లిదండ్రులు బాద్యతగా వ్యవహరించి, పిల్లలకు ప్రమాదకరమైన చైనా మాంజాకు బదులుగా మన సంప్రదాయ నూలు దారాలనే అందించాలని ఆయన సూచించారు.

### పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచన

ఈ అక్రమ విక్రయాలను అరికట్టడంలో ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా చైనా మాంజా అమ్మకాలు జరుగుతున్నట్టు తెలిస్తే వెంటనే డయల్ 100కు లేదా 9490616555నెంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.

# బెంగాల్‌లో దుమారం

దాడులు నిర్వహించారు. బెంగాల్ బొగ్గు కుంభకోణం, పాత నగదు అక్రమ చలామణి కేసులకు సంబంధించి ఈ సోదాలు జరిగినట్లు సమాచారం. 2026 బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ దాడులు జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది.

### ముఖ్యమంత్రి రాక - గ్రీన్ ఫైల్ మిస్టరీ

సోదాలు జరుగుతున్న సమయంలో మమతా బెనర్జీ హుటాహుటిన ప్రతీక్ జైన్ నివాసానికి చేరుకున్నారు. కొద్దిసేపు లోపల ఉన్న ఆమె, బయటకు వచ్చేటప్పుడు ఒక గ్రీన్ ఫైల్ ను చేతబట్టుకుని కనిపించారు. ఈ ఫైల్‌లో ఏముంది? దర్యాప్తు సంస్థ సోదాలు చేస్తున్న చోటు నుంచి ముఖ్యమంత్రి ఒక ఫైల్‌ను తీసుకెళ్లడం ఎంతవరకు సమంజసం.? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. టిఎంసి ఎన్నికల వ్యూహాలను, అభ్యర్థుల జాబితాను కేంద్రం దొంగిలించడానికి ప్రయత్నిస్తోందని మమత ఈ సందర్భంగా ఆరోపించారు.

### బ్యాక్-డోర్ ఎంట్రీ, ఫైళ్ల తరలింపు

ఈడీ దాడుల గురించి తెలుసుకున్న మమతా బెనర్జీ తన నివాసం నుంచి బయలుదేరి నేరుగా సాల్ట్ లేక్‌లోని ఐ-పాక్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ ఆమె వెనుక తలుపు ద్వారా లోపలికి ప్రవేశించినట్లు ప్రత్యక్ష సాక్షలు, వీడియో ఆధారాలు చెబుతున్నాయి. దాదాపు 20 నిమిషాల పాటు లోపల ఉన్న మమత మరియు ఆమె సిబ్బంది, మరికొన్ని ఫైళ్లను తమ కారులో తరలించినట్లు సమాచారం. ఈ చర్య దర్యాప్తును అడ్డుకోవడమేనని ఈడీ వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి.

### రాజకీయ రణరంగంగా కోల్‌కతా

ఈ ఘటనపై బీజేపీ తీవ్రస్థాయిలో మండిపడింది. ఒక దర్యాప్తు సంస్థ పనిని అడ్డుకోవడం ముఖ్యమంత్రికి తగదని, ఫైళ్లలో ఏముందో బయటపడుతుందనే భయంతోనే మమత ఇలా ప్రవర్తించారని విమర్శించింది. మరోవైపు మమతా బెనర్జీ ఇది కేంద్ర ప్రభుత్వ రాజకీయ కక్ష సాధింపు అని, ఎన్నికల వ్యూహాలను దెబ్బతీయడానికే అమిత్ షా ఆదేశాలతో ఈడీ పని చేస్తోందని తిప్పికొట్టారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఈడీ అధికారులు కలకత్తా హైకోర్టును ఆశ్రయించే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

# అమెరికా నౌకలను ముంచేస్తాం

మాస్కో (ప్రశ్న న్యూస్) వెనెజువెలాతో సంబంధం ఉందంటూ, రష్యా జెండా కలిగిన ఆయిల్ ట్యాంకర్‌ను అమెరికా బలగాలు స్వాధీనం చేసుకోవడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రంలో జరిగిన ఈ ఘటనపై రష్యా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అమెరికా తీరు ఇలాగే కొనసాగితే, వారి కోస్ట్ గార్డ్ పడవలను టార్పిడోలతో ముంచివేయాల్సి వస్తుందని రష్యా చట్టసభ సభ్యుడు ఒకరు గట్టి హెచ్చరిక జారీ చేశారు. ఐస్‌లాండ్‌కు దక్షణంగా 190 మైళ్ల దూరంలో 'మారినెరా' అనే రష్యన్ ట్యాంకర్‌ను అమెరికా రక్షణ శాఖ, కోస్ట్ గార్డ్ సంయుక్తంగా సీజ్ చేశాయి. ఈ ఆపరేషన్‌కు బ్రిటన్ కూడా సహకరించింది. హెలికాప్టర్ ద్వారా నౌకపైకి దిగిన అమెరికా మెరైన్ల సిబ్బందిని అదుపులోకి తీసుకున్నారు. ఇదే సమయంలో, జెండా లేని 'ఎం/టీ సోఫియా' అనే మరో నౌకను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన వీడియోను యూఎస్ కోస్ట్ గార్డ్ విడుదల చేసింది. ఈ ఘటనపై రష్యా ఎంపీ అలెక్సీ జురావ్లెవ్ తీవ్రంగా స్పందించారు. "ఏం చేసినా శిక్ష పడదన్న ధీమాతో అమెరికా ఉంది. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తే సైనిక దాడులకు సిద్ధంగా ఉండాలి. అవసరమైతే అమెరికా కోస్ట్ గార్డ్ పడవలను ముంచేయాల్సి వస్తుంది" అని ఆయన హెచ్చరించారు. ఈ చర్యను 'సముద్రపు దోపిడీ' అని రష్యా అధికారులు అభివర్ణించారు. ఇది అంతర్జాతీయ సముద్ర చట్టాలను ఉల్లంఘించడమేనని రష్యా రవాణా శాఖ ఖండించింది. వెనెజువెలా చమురు ఎగుమతులపై అమెరికా విధించిన ఆంక్షలను అమలు చేయడంలో భాగంగానే ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఆంక్షలను తప్పించుకోవడానికి వెనెజువెలా, ఇరాన్ వంటి దేశాలు ఉపయోగిస్తున్న 'షాడో ఫ్లీట్ల నౌకలను లక్ష్యంగా చేసుకుని అమెరికా ఈ ఆపరేషన్లు నిర్వహిస్తోంది. ఈ తాజా ఘటనతో అమెరికా, రష్యా మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ తోడు దొంగలు

తెలంగాణ తన వాటాను పూర్తిగా వాడుకోలేదని, అవసరం ఉన్నప్పటికీ వినియోగించుకోలేదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర విభజన సమయంలో అప్పటికే నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అభ్యంతరం చెప్పవద్దని ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో స్పష్టంగా ఉందని, అయితే ఆ చట్టంలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించిన ప్రస్తావన లేదని ఆయన అన్నారు. పోతిరెడ్డిపాడు ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు 4 టీఎంసీల నీటిని తరలించారని, దీనిని తెలంగాణ కాంగ్రెస్ గానీ, బీఆర్ఎస్ గానీ గతంలో పట్టించుకోలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిన తప్పిదాలు చూస్తే తనకు ఆశ్చర్యం కలుగుతోందని ఆయన అన్నారు.

# జాగృతి బలోపేతంపై కవిత కసరత్తు

చెందబోతోందని ఆమె స్పష్టం చేశారు.

### జాగృతిని రాజకీయ శక్తిగా మార్చేందుకు గట్టి ప్రయత్నాలు

తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత పాలించిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల వైఫల్యాలను అధ్యయనం చేయడానికి కవిత ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే ప్రాథమిక నినాదంతో పాటు మొత్తం 32 కీలక అంశాలపై ఈ కమిటీలు క్షేత్రస్థాయిలో పర్యటించనున్నాయి. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ అభివృద్ధి బ్లూప్రింట్‌ను సిద్ధం చేయడమే ఈ కమిటీల ప్రధాన బాధ్యత. కేవలం ప్రాంతీయ పార్టీగానే కాకుండా, దేశంలోని ప్రధాన రాజకీయ పార్టీల రాజ్యాంగాలను అధ్యయనం చేసి, జాగృతి కోసం ఒక సరికొత్త , అత్యంత ప్రజాస్వామ్యబద్ధమైన రాజ్యాంగాన్ని రూపొందించాలని కవిత నిర్ణయించారు. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం, పారదర్శకత ఉండేలా నిపుణుల కమిటీ ఈ ముసాయిదాను సిద్ధం చేస్తోంది. ఇది రాజకీయాల్లో కొత్త ఒరవడికి నాంది పలుకుతుందని ఆమె భావిస్తున్నారు.

### ప్రత్యేకంగా కమిటీలు ఏర్పాటు చేసి సమస్యలపై అధ్యయనం

కమిటీలు ఈనెల 17వ తేదీలోగా తమ నివేదికలను వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్ నేతృత్వంలోని స్టీరింగ్ కమిటీకి సమర్పించాల్సి ఉంటుంది. ఆ నివేదికల ఆధారంగా రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించి, పార్టీ అధికారిక ప్రకటన , భవిష్యత్ రాజకీయ కార్యాచరణపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. క్షేత్రస్థాయి వాస్తవాల ఆధారంగానే తమ రాజకీయ ప్రయాణం ఉంటుందని కవిత స్పష్టం చేశారు. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో, ప్రజల గొంతుకగా నిలిచే మరో శక్తి అవసరమని జాగృతి భావిస్తోంది. గత ప్రభుత్వాల లోపాలను ఎత్తిచూపుతూనే, ప్రత్యామ్నాయ అభివృద్ధి నమూనాను ప్రజల ముందు ఉంచడం ద్వారా బలమైన రాజకీయ పక్షంగా ఎదగాలని కవిత వ్యూహరచన చేస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ 'జాగృతి' రాజకీయ ప్రస్థానం రాష్ట్ర రాజకీయాల్లో ఎలాంటి ప్రకంపనలు సృష్టిస్తుందో వేచి చూడాలి.

## పర్యాటకమే

# గేమ్ ఛేంజర్

4490 కోట్ల రూపాయల ట్రూ అప్ చార్జీల భారం ప్రజల పైన పడకుండా ప్రభుత్వమే భరిస్తుందని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. యూనిట్ విద్యుత్ చార్జీని ఐదు రూపాయల 19 పైసల నుంచి నాలుగు రూపాయల 90 పైసలకు తగ్గించామని ఆయన వెల్లడించారు.

### ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రోత్సాహం

బార్లు, లిక్కర్ షాపులకు ఏ ఈ ఆర్ టి చార్జీలను సమం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సముద్రంలో వృధాగా కలిసే జలాలను తెలుగు రాష్ట్రాల సద్వినియోగం చేసుకోవాలని, నీరు వృధా కాకుండా చూసుకుంటే కొత్త పంటలకు వీలవుతుందని చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వం అన్ని రకాల పంటలను కొనుగోలు చేస్తుందని, రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు కూడా ప్రోత్సహించాలని చంద్రబాబు సూచించారు.

### ప్రతి ప్రాజెక్టును అధికారులు సమన్వయంతో గ్రౌండ్ చేయాలి

పోలవరం ప్రాజెక్టు పూర్తయితే కృష్ణా జలాలను విశాఖపట్నం తీసుకు వెళ్లవచ్చని సీఎం పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలోనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఆగిపోయిందని, ఇప్పుడు తమపై నిందలు వేయడం సరికాదని చంద్రబాబు మండిపడ్డారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రతి ప్రాజెక్టును అధికారులు సమన్వయంతో గ్రౌండ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

## కేసీఆర్‌తో మంత్రులు

# కొండా సురేఖ, సీతక్క

సీతక్క, కొండా సురేఖ కేసీఆర్‌ను కోరారు. కేసీఆర్, ఆయన సతీమణి శోభమ్మకు తల్లుల ప్రసాదమైన బెల్లం , పట్టు వస్త్రాలను అందజేసి అధికారికంగా ఆహ్వాన పత్రికను అందజేశారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లను ఆహ్వానించానని, అయితే కేసీఆర్ అందుబాటులో లేకపోవడంతో నేరుగా ఆయన నివాసానికే వచ్చి ఆహ్వానిస్తున్నట్లు మంత్రి సీతక్క ఈ సందర్భంగా తెలిపారు.

### ఆడబిడ్డల గౌరవం - కేసీఆర్ స్పందన

మంత్రులు తన నివాసానికి వచ్చిన క్రమంలో కేసీఆర్ వారికి సాదర స్వాగతం పలికారు. ఆహ్వానాన్ని మన్నించడమే కాకుండా, తెలంగాణ సంప్రదాయం ప్రకారం అతిథులుగా వచ్చిన మంత్రులకు కేసీఆర్ దంపతులు చీరలను బహుకరించి గౌరవించారు. తన ఆహ్వానానికి కేసీఆర్ సానుకూలంగా స్పందించారని, జాతరకు తప్పకుండా వస్తానని హామీ ఇచ్చారని సీతక్క సంతోషం వ్యక్తం చేశారు. ఇది కేవలం రాజకీయాలకు అతీతంగా, తెలంగాణ ఆడబిడ్డలుగా తాము చేసిన ప్రయత్నమని ఆమె పేర్కొన్నారు.

### రాజకీయాలకు అతీతంగా జాతర

ఇది రాజకీయాలు మాట్లాడుకునే సమయం కాదు అని మంత్రులు స్పష్టం చేశారు. మేడారం జాతర అనేది రాష్ట్ర పండుగ అని, సమ్మక్క-సారలమ్మ తల్లులు ప్రాంతాలకు అతీతంగా అందరి కోర్కెలు తీరుస్తారని వారు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మంత్రులతో పాటు ములుగు డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్, సిద్దిపేట డీసీసీ అధ్యక్షురాలు ఆకాంక్ష రెడ్డి కూడా పాల్గొని కేసీఆర్‌ను కలిశారు. ప్రభుత్వపరంగా జాతర ఏర్పాట్లు పకడ్బందీగా జరుగుతున్నాయని, విపక్ష నాయకులందరినీ కలుపుకుని పోవడమే తమ ఉద్దేశమని మంత్రులు వెల్లడించారు.కేసీఆర్ హయాంలో మేడారం జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే ఉత్సాహంతో జాతరను నిర్వహిస్తూ, మాజీ ముఖ్యమంత్రిని సాదరంగా ఆహ్వానించడం ఒక ఆరోగ్యకరమైన రాజకీయ పరిణామంగా విశ్లేషకులు భావిస్తున్నారు.

# చంద్రబాబే సీమ విలన్

పెడుతున్నారని ఆరోపించారు. అనుమతులు లేకుండా తెలంగాణలో ప్రాజెక్టులు కడుతున్నా, ఏపీకి నీళ్లు లేకుండా చేస్తున్నా పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. తన నివాసం తాడేపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు.
చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి సీమకు జరుగుతున్న అన్యాయం గురించి ప్రజలంతా ఆలోచించాలని జగన్ పిలుపునిచ్చారు. రాయలసీమ లిఫ్ట్ ఆపించామని రేవంత్ రెడ్డి సభలో చెబితే ముఖ్యమంత్రి చంద్రబాబు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. మీడియా సమావేశంలో జగన్ ఇంకా ఏమన్నారంటే" రాయలసీమ ప్రజల పాలిట సీఎం చంద్రబాబు విలన్‌లా మారాడు. రాయలసీమ ఎత్తిపోతలను చంపేయడం అంటే సీమకు తీరని ద్రోహం చేయడమే. చంద్రబాబు తెలంగాణ సీఎం రేవంత్‌తో చీకటి ఒప్పందం చేసుకున్నారు. నేను చెబితేనే చంద్రబాబు రాయలసీమ ఎత్తిపోతల ఆపేశారని రేవంత్ చెప్పడమే అందుకు నిదర్శనం. నాకు పేరొస్తుందనే చంద్రబాబు రాయలసీమ ప్రాజెక్టును అడ్డుకుంటున్నారు. తెలంగాణ రోజూ 7-8 టీఎంసీల నీటిని ప్రతిరోజూ తీసుకుంటుంది. మనకు మాత్రం 0.6 టీఎంసీలు కూడా తీసుకునే పరిస్థితి లేదు.శ్రీశైలం పవర్ హౌస్ నుంచి 777 అడుగుల నుంచి కూడా నీటిని తీసుకుంటున్నారు. పోతిరెడ్డిపాడులో ఇప్పుడున్న రెగ్యులేటర్ ద్వారా 880 అడుగులు ఉంటే కానీ పూర్తిస్థాయిలో నీటిని తీసుకోలేము. 770 అడుగుల నుంచే నీటిని తోడేస్తుంటే ఇక పోతిరెడ్డిపాడుకు నీళ్లు ఎప్పుడొస్తాయి.? శ్రీశైలం ఎప్పుడు నిండుతుంది. అందుకే రాయలసీమ ఎత్తిపోతల పథకం ప్రారంభించాం. రాయలసీమకు అనుమతులు లేవంటున్నారు, కానీ కల్వకుర్తి విస్తరణ, నెట్టెంపాడు, పాలమూరు రంగారెడ్డి వీటిలో వేటికీ అనుమతులు లేవు, వాళ్లు బాగానే చేసుకుంటున్నారు కదా. 800 అడుగుల్లో రాయలసీమ లిఫ్ట్ ద్వారా రోజుకు 3 టీఎంసీలు తరలించేందుకు దానిని రూపకల్పన చేశాం. చంద్రబాబు దానిని అడ్డుకోవడానికి తెలంగాణలో తన కార్యకర్తల ద్వారా ఎన్జీటీలో కేసు వేయించారు. అయినా మేం పనులు కొనసాగించాం."

### అప్పుడు అలా అడ్డుకున్నారు- ఇప్పుడు ఇలా చంపేస్తున్నారు!

ఆంధ్రప్రదేశ్‌లో ప్రాజెక్టులపై తెలంగాణలోని కార్యకర్తలతో చంద్రబాబు ఫిర్యాదుల చేయించారని అన్నారు. అయినా వాటన్నింటినీ దాటుకొని ప్రాజెక్టు ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించామని జగన్ వివరించారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని పూర్తిగా చంపేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు దానిని అడ్డుకోవడానికి తెలంగాణలో తన కార్యకర్తల ద్వారా ఎన్జీటీలో కేసు వేయించారు. అయినా మేం పనులు కొనసాగించాం."ఎన్జీటీ కేసు తర్వాత కేంద్రపర్యావరణ మంత్రిత్వ శాఖ అప్రైజల్ కమిటి ఈఏసీ మూడుసార్లు సమావేశమైంది. ఈ మూడు సార్లు కూడా రాష్ట్రప్రభుత్వం ప్రాజెక్టును డిఫెండ్ చేయలేదు. దగ్గరుండీ ప్రాజెక్టును ఖూనీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తి చూపకపోవడంతో అనుమతులు రావడం లేదు."

### వేస్ట్ అన్నట్టు ప్రచారం చేయిస్తున్నారు

అసలు రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టు వృథ అన్నట్టుగా చంద్రబాబు ప్రచారం చేస్తున్నారని జగన్ మండిపడ్డారు. టీడీపీ నేతలతో ఇదే ప్రచారం చేయిస్తున్నారని అన్నారు. "చంద్రబాబు ఈ ప్రాజెక్టు వేస్ట్ అన్నట్లు ప్రవర్తిస్తున్నారు. శ్రీశైలం డెడ్ స్టోరీలో ఉండేది 34టీఎంసీలే ఆంధ్రా వాటా 22 టీఎంసీలే ఈ ప్రాజెక్టు వేస్ట్ అంటున్నారు.

చంద్రబాబు, ఆయన మంత్రి మనుషుల్లా కూడా ప్రవర్తించడం లేదు. ఈ ప్రాజెక్టు ద్వారా రోజుకు 3టీఎంసీలు డ్రా చేసుకునే అవకాశం ఉంటే, దానిని వేస్టు అనడానికి మనుసు ఎలా వస్తోంది.

### ఇది కొత్త ప్రాజెక్టు కాదు

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కొత్త ప్రాజెక్టు కాదని జగన్ అన్నారు. దీనిపై ఎవరికీ అభ్యంతరం ఉండక్కర్లేదని చెప్పుకొచ్చారు. "రాయలసీమ కొత్త ప్రాజెక్టు కాదు. చెన్నై, రాయలసీమ తాగునీటి అవసరాలకు ఇదివరకే నిర్మించిన రిజర్వాయర్లకు నీటిని అందించేందుకు ఏర్పాటు చేసిందే రాయలసీమ లిఫ్ట్. ఆల్రెడీ ఉన్న రిజర్వాయర్లకు నీటిని అందించడానికి చేస్తోంది ఇది. ఇందులో కొత్త రిజర్వాయర్లు ఏమీ లేవు." అని వివరించారు.

### భావోద్వేగ రాజకీయాలు చేస్తున్నారు

ప్రాజెక్టుల విషయంలో అధికారంలో ఉన్న వాళ్లు భావోద్వేగానికి గురి చేస్తున్నారని జగన్ మండిపడ్డారు. అలాగని చెప్పి విడిపోయి ఒకటిగా ఉన్న తెలంగాణకు అన్యాయం చేయాలని కూడా చూడటం లేదని చెప్పారు.
అదే టైంలో తమ ప్రాంతానికి నష్టం లేకుండా చూసుకోవడం తన ధర్మమని అన్నారు. భావోద్వేగ రాజకీయాలు చేయాలని అనుకోవడం లేదని స్పష్టం చేశారు. వాస్తవాలు కరెక్టుగా చెప్పాలని, అప్పుడు అంతా అర్థం చేసుకుంటారని చెప్పుకొచ్చారు.

## ముఖ్యమంత్రి , మంత్రులను కలిసిన తెదేపా యువ నాయకులు నెలవల రాజేష్



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రినారాచంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, వంగలపూడి అనిత, ఆనం రామ్ నారాయణ రెడ్డి, రామ్ ప్రసాద్ రెడ్డి, సవిత,కందుల దుర్గేష్, అనగాని సత్యప్రసాద్ లను ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ లతో అమరావతిలోని సచివాలయంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నెలవల రాజేష్ వారిని మరి పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం శాలువాతో ఘనంగా సత్కరించారు. వారికి ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నెలవల రాజేష్ . విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువ నాయకులు నెలవలరాజేష్ ను ఆప్యాయంగా పలకరించారు.

## రైతుల పక్షన ఎమ్మెల్యే సత్యం
## - మిడ్ మానేరు నుండి నీరు విడుదల

- నీరు విడుదల పై రైతుల హర్షం - ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు
- కరీంనగర్ డీసీసీ ఉపాధ్యక్షులు : వారాల నర్సింగం ప్రత్యేక చొరవతో....






బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలో వరిసాగు కీలక దశలో ఉన్న సమయంలో నీరు అందక కొత్తపేట,మాన్వాడ, మల్లాపూర్ అనుబంధ గ్రామం రేగులపల్లి గ్రామాల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని రైతుల తరపున కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ ఉపాధ్యక్షులు వారాల నర్సింగం, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ బోయినిపల్లి మండలాధ్యక్షులు ల్యాగల దేవయ్య, మాజీ సర్పంచ్ రామిడి శ్రీనివాస్, మల్లాపూర్ గ్రామ సర్పంచ్ ఆకుల వనితఉనాగరాజు చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకెళ్లారు. మిడ్ మానేరు జలాశయం నుంచి తక్షణమే నీరు విడుదల చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.రైతుల సమస్యను సీరియస్‌గా పరిగణించిన చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయగా, గురువారం మిడ్ మానేరు జలాశయం లోని రెండు గేట్లు తెరిచి వరిసాగు కోసం నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, "రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుంది. వరిసాగు సమయంలో నీటి కొరత లేకుండా చూడటం మా బాధ్యత. రైతుల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం రైతు సంక్షమానికి అండగా నిలిచారు," అని అన్నారు.మిడ్ మానేరు నుంచి నీరు విడుదల కావడంతో వరిసాగు పనులు ఊపందుకోవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యకు తక్షణ పరిష్కారం చూపిన ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యంకు,నీరు విడుదలకు కృషి చేసిన నాయకులకు రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## ఏకాంత సేవ తర్వాత
## మూతపడనున్న వైకుంఠ ద్వారాలు

**తిరుమల,** తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలకు ఈరోజు చివరి రోజు. ఈ రాత్రి ఏకాంత సేవ అనంతరం అర్ధరాత్రి నుంచి వైకుంఠ ద్వారాలను మూసివేయనున్నట్లు టీటీడీ అధికారులు ప్రకటించారు. రేపటి నుంచి ఆలయంలో అన్ని ప్రత్యేక దర్శనాలు, సేవలు యథావిధిగా తిరిగి ప్రారంభమవుతాయి

. భక్తులు ఈ మార్పును గమనించి ప్లాన్ చేసుకోవాలని టీటీడీ సూచించింది.గత తొమ్మిది రోజుల్లో వైకుంఠ ద్వార దర్శనం రికార్డు స్థాయిలో జరిగింది. మొత్తం 7 లక్షల 9 వేల 831 మంది భక్తులు ఈ పవిత్ర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకున్నారు. నిన్న ఒక్క రోజే 85 వేల 752 మంది దర్శనం చేసుకున్నారు. ఇకపై సాధారణ దర్శనాలు, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, దివ్య దర్శనం, వీఐపీ బ్రేక్ దర్శనాలు అన్నీ మళ్లీ రెగ్యులర్ షెడ్యూల్ ప్రకారం సాగుతాయి. భక్తులు ఆన్‌లైన్‌లో స్లాట్లు బుక్ చేసుకుని లేదా దర్శన టైమింగ్స్ చెక్ చేసుకుని రావాలని టీటీడీ సలహా ఇచ్చింది.

## ప్రణయ్ పరువు హత్య కేసులో
# కీలక పరిణామం

**నల్గొండ,** తెలంగాణలో సంచలనం సృష్టించిన మిర్యాలగూడ ప్రణయ్ పరువు హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్న నిందితుడు శ్రవణ్‌కుమార్‌కు తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ. 25 వేల వ్యక్తిగత బాండ్‌తో పాటు అదే మొత్తానికి రెండు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది. బెయిల్‌పై ఉన్న సమయంలో ఎలాంటి నేరాలకు పాల్పడరాదని స్పష్టం చేసింది.2025 మార్చిలో నల్గొండ జిల్లా కోర్టు ఈ కేసులో శ్రవణ్‌కుమార్‌కు జీవిత ఖైదు విధించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ శ్రవణ్ హైకోర్టును ఆశ్రయించారు. తన అప్పీల్ విచారణ పూర్తయ్యే వరకు బెయిల్ మంజూరు చేయాలని మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు.

వాదనలు విన్న ధర్మాసనం, నిందితుడి వయసు, జైలు జీవితాన్ని పరిగణనలోకి తీసుకుని బెయిల్‌కు అనుమతించింది.2018 సెప్టెంబర్ 14న మిర్యాలగూడలో పెరుమాళ్ల ప్రణయ్‌ను ఆయన మామ మారుతీరావు సుపారీ గ్యాంగ్‌తో దారుణంగా హత్య చేయించారు. తన కుమార్తె అమృత, ప్రణయ్‌ను కులాంతర వివాహం చేసుకోవడమే ఇందుకు కారణం. అప్పట్లో ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది.ఈ కేసులో సుదీర్ఘ విచారణ జరిపిన నల్గొండ కోర్టు, ప్రణయ్‌ను హత్య చేసిన సుభాశ్ శర్మకు (ఏ-2) ఉరిశిక్ష, రూ. 15వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది. అలాగే, అమృత బాబాయి అయిన శ్రవణ్‌కుమార్‌తో పాటు మిగిలిన నిందితులకు జీవిత ఖైదు, రూ. 10వేల జరిమానాను ఖరారు. ఇప్పుడు శ్రవణ్‌కు బెయిల్ లభించడం చర్చనీయాంశంగా మారింది.

# మోదీజీ.. భారతదేశం మిమ్మల్ని ఎన్నటికీ క్షమించబోదు

## - ఏఐసీసీ నేత బిజ్జి శత్రురావు



**గాంధీజీ పేరు తీసేసి జీ రామ్ జీ ?**

**అని పెట్టడం రాజకీయ కుట్ర**

**భారత ప్రజలు మిమ్మల్ని చూసి సిగ్గుపడుతున్నారు**

**గ్రామీణ భారతానికి జీవనాధారం - మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) భారతదేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో చారిత్రక మలుపు తిప్పిన సంక్షమ చట్టం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం . పేదరికం, నిరుద్యోగం, గ్రామీణ వలసలు వంటి దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారంగా 2005లో కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఏ ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చింది. దేశంలో తొలిసారిగా ఉపాధిని ఒక చట్టబద్ధ హక్కుగా ప్రకటించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే. ఈ కృషి వెనుక కాంగ్రెస్ పూర్వ అధినేత్రి సోనియాగాంధీ, పార్టీ పూర్వ అధ్యక్షుడు రాహుల్ గాంధీ లాంటి గాంధీ కుటుంబ సభ్యులు భారత పల్లె ప్రజల సంక్షమం కోసం ఆలోచించి ఆనాటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ ద్వారా ప్రతి గ్రామీణ కుటుంబానికి సంవత్సరానికి కనీసం 100 రోజుల ఉపాధి హామీ కల్పించబడింది. ఇది పేద కుటుంబాలకు కేవలం ఆదాయం మాత్రమే కాకుండా, భద్రత, గౌరవం, ఆత్మవిశ్వాసాన్ని అందించిన సామాజిక భరోసా పథకంగా నిలిచింది.నరేగా అమలుతో గ్రామీణ భారతంలో స్పష్టమైన మార్పు కనిపించింది. చెరువుల పునరుద్ధరణ, కాలువల శుభ్రత, భూసంరక్షణ పనులు, గ్రామీణ రహదారుల అభివృద్ధి వంటి అనేక మౌలిక వసతులు ఈ పథకం ద్వారా సాధ్యమయ్యాయి. ఇవి గ్రామాల అవసరాలకు అనుగుణంగా ఉండటంతో పాటు రైతులకు పరోక్షంగా మేలు చేశాయి. ముఖ్యంగా నీటి లభ్యత పెరగడం వల్ల వ్యవసాయ ఉత్పత్తి మెరుగుపడింది.ఈ పథకం మహిళా సాధికారతకు కీలకంగా మారింది. దేశవ్యాప్తంగా మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో మహిళల భాగస్వామ్యం 40 శాతం కంటే ఎక్కువగా ఉంది. సమాన వేతనం, స్వగ్రామంలోనే ఉపాధి లభించడం వల్ల మహిళల ఆర్థిక స్వావలంబన పెరిగింది. అలాగే ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు ఇది ఒక బలమైన జీవనాధారంగా మారింది.యూపీఏ 1, 2 ప్రభుత్వ కాలంలో ఈ పథకానికి అవసరమైన నిధులు సమృద్ధిగా కేటాయించబడ్డాయి. వేతనాల చెల్లింపులో పారదర్శకత, గ్రామసభల ద్వారా పనుల ఎంపిక వంటి అంశాలకు ప్రాధాన్యం ఇచ్చారు. దీని వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో నగదు ప్రవాహం పెరిగి, స్థానిక మార్కెట్లు చైతన్యవంతమయ్యాయి.అయితే, 2014 తర్వాత కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్లక్ష్యం చేస్తున్నదన్న విమర్శలు పెరుగుతున్నాయి. నిధుల కేటాయింపులో కోతలు, వేతనాల చెల్లింపులో జాప్యం, కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మళ్లీ పెరుగుతున్నాయి.ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరితో ముందుకు వస్తోంది. పని దినాలను 100 నుంచి 150కి పెంచాలి, వేతనాలను జీవన వ్యయానికి అనుగుణంగా పెంచాలి, వేతనాల చెల్లింపులో జాప్యం లేకుండా చూడాలని కాంగ్రెస్ పక్షన డిమాండ్ చేస్తున్నాం. మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం బలోపేతం చేయడమే గ్రామీణ భారత పునరుజ్జీవనానికి మార్గమని పార్టీ విశ్వసిస్తోంది. మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ ఒక సాధారణ సంక్షమ పథకం కాదు ఁ అది కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ తత్వానికి ప్రతిరూపం. పేదల చేతుల్లో పని, గ్రామాల చేతుల్లో అభివృద్ధి అనే దిశలో ఈ పథకం భారతదేశాన్ని ముందుకు నడిపిస్తోంది.

### చేసిన తప్పును సరిదిద్దుకోవాలి..

మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్పు భాజపా కుట్ర అని అందరికీ అర్థమైంది.
పేరు మార్పుతో పథకం ఆత్మ మారదు.
మహాత్మా గాంధీ పేరు తొలగించి కొత్త పేరు పెట్టడం ద్వారా భాజపా ప్రభుత్వం రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోంది. కానీ ఈ పథకం కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచనల ఫలితం. పేరు మార్చినా, ప్రజల హృదయాల్లో ఇది ఎప్పటికీ మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ నిలుస్తుంది.
గ్రామీణ భారతానికి వెన్నెముక
ఈ పథకం గ్రామీణ పేదలకు ఆర్థిక భద్రత కల్పించింది. వలసలు తగ్గాయి. మహిళల చేతుల్లో ఆదాయం పెరిగింది. గ్రామీణ మౌలిక వసతులు మెరుగుపడ్డాయి. భాజపా ప్రభుత్వం పథకం పేరు మార్పు కుట్రను విరమించుకుని, నిధులు పెంచి, కూలీలకు పూర్తి న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది.

### తెలంగాణలో ఉపాధి హామీ పరిస్థితి..

తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం ద్వారా లక్షలాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి. 2024ఉ25 సంవత్సరంలో సుమారు 12,500 కోట్ల రూపాయల ఖర్చుతో పనులు చేపట్టారు. రాష్ట్రంలో 60:40 నిష్పత్తిలో కూలీఉసామగ్రి వ్యయం జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో చెరువుల పునరుద్ధరణ, రోడ్ల నిర్మాణం, నీటి సంరక్షణ పనులు, మొక్కల పెంపకం వంటి పనులు ఈ పథకం కింద నిర్వహించబడుతున్నాయి. మహిళలకు పెద్ద ఎత్తున ఉపాధి లభిస్తోంది. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన కుటుంబాలు కూడా అధికంగా లబ్ధి పొందుతున్నాయి.యూపీఏ ప్రభుత్వం చేసిన చారిత్రాత్మక చర్య యూపీఏ హయాంలో ఉపాధి హామీ పథకానికి 100 రోజులు పని హామీ ఇవ్వడమే కాకుండా, కూలీలకు సమయానికి వేతనాలు అందేలా చర్యలు తీసుకున్నారు. గ్రామసభల ద్వారా పనుల ఎంపిక, పారదర్శకత, సామాజిక తనిఖీలు అమలు చేశారు.
భాజపా ప్రభుత్వ వైఖరి
కేంద్రంలో భాజపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకంపై నిర్లక్ష్య ధోరణి చూపిస్తోంది. నిధులు తగ్గించడం, కూలీల వేతనాల చెల్లింపులో ఆలస్యం చేయడం జరుగుతోంది. తాజాగా ఈ పథకానికి కేంద్రం పేరు మార్చాలనే ప్రయత్నం వెనుక రాజకీయ కుట్ర స్పష్టంగా కనిపిస్తోంది.

### జీ రామ్ జీ పథకం ప్రజా సంక్షమమా.? రాజకీయ కుట్రా.?

గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద దేశవ్యాప్తంగా కోట్లాది పేద కుటుంబాలకు ఆధారమైన జీ రామ్ జీ ( జీ రామ్ జీ) పథకానికి పేరు మార్చడం దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ మార్పు వెనుక ప్రభుత్వానికి ఉన్న ఉద్దేశాలేమిటి? ఇది నిజంగా పరిపాలనా సంస్కరణనా, లేక బీజేపీ అమలు చేస్తున్న రాజకీయ కుట్రలో భాగమా? అన్న ప్రశ్నలు ప్రజల్లో ఉత్పన్నమవుతున్నాయి.
కాంగ్రెస్ పార్టీ ఈ పేరు మార్పును తీవ్రంగా వ్యతిరేకిస్తూ, "ఇది ప్రజా సంక్షమం కంటే రాజకీయ అజెండాకే ప్రాధాన్యం ఇచ్చిన చర్య"గా అభివర్ణిస్తోంది. ఒక పథకం పేరును మార్చడం ద్వారా దాని ఆత్మ, చరిత్ర, ప్రజలతో ఉన్న భావోద్వేగ అనుబంధాన్ని తుడిచిపెట్టే ప్రయత్నమే జరుగుతోందని కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నారు.
పేరు మార్పు వెనుక అసలు కారణం ఏమిటి.?
జీ రామ్ జీ పథకం గ్రామీణ ఉపాధి, ఆర్థిక భద్రత, గ్రామాభివృద్ధికి సంబంధించిన ఒక కీలక కార్యక్రమంగా గుర్తింపు పొందింది. ఈ పథకం పేరు మార్పు వెనుక ఎటువంటి విధానపరమైన అవసరం లేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.
అయినప్పటికీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ మార్పు చేపట్టడం రాజకీయ సంకేతాలకే నిదర్శనమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.
"బీజేపీ ప్రభుత్వం గత యూపిఏ ప్రభుత్వాల గుర్తింపును చెరిపివేయాలనే ఉద్దేశంతోనే సంక్షమ పథకాల పేర్లను మార్చే పనిలో పడింది. ఇది పరిపాలన కాదు ఉ రాజకీయ ప్రతీకారం."

### కాంగ్రెస్ డిమాండ్ ఉ పేరు పునరుద్ధరణ..

కాంగ్రెస్ పార్టీ ఈ అంశాన్ని ప్రజా సమస్యగా తీసుకొని, జీ రామ్ జీ పథకానికి పాత పేరునే కొనసాగించాలని డిమాండ్ చేస్తోంది. ఈ పథకం పేరుతో గ్రామీణ ప్రజలు మమేకమై ఉన్నారని, పేరు మార్పు వల్ల గందరగోళం, అవగాహన లోపం ఏర్పడుతోందని కాంగ్రెస్ నేతలుగా మేము తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాం.
"పథకానికి పేరు మార్చడం కాదు, దానికి కేటాయింపులు పెంచడం, పనిదినాలు పెంచడం, వేతనాలు సమయానికి చెల్లించడమే అసలు ప్రాధాన్యం" అని కాంగ్రెస్ నాయకత్వం స్పష్టం చేస్తోంది. పేదల జీవితాలను మార్చే కార్యక్రమాలను రాజకీయ ప్రయోగాలకు బలిచేయొద్దని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.
ప్రజల అభిప్రాయం ఏమిటి.?
గ్రామీణ ప్రాంతాల్లో పథకం పేరు మార్పుపై కేంద్రంపై వ్యతిరేకత కనిపిస్తోంది. చాలా మంది కార్మికులు, రైతులు పేర్ల మార్పు వెనుక రాజకీయ ఉద్దేశాలున్నాయని భావిస్తున్నారు.

### కేంద్ర పాలనా యంత్రాంగం విఫలం..

జీ రామ్ జీ పథకానికి పేరు మార్పు ఒక సాధారణ పరిపాలనా నిర్ణయంగా కాకుండా, రాజకీయ రంగు పూసుకున్న అంశంగా మారింది. ప్రజల కష్టాలను తేలికగా తీసుకుని, పేర్ల మార్పుతో పాలన చేశామని చెప్పుకోవడం ప్రభుత్వ వైఫల్యానికే నిదర్శనం.
సంక్షమ పథకాల అసలైన లక్ష్యం ఉ పేదలకు ఉపాధి, భరోసా, గౌరవం. ఆ లక్ష్యాన్ని మరిచి రాజకీయ లాభాల కోసం పేర్లతో ఆడుకోవడం ప్రజాస్వామ్యానికి మేలు కాదన్నది కేంద్రం గుర్తించాలి.

### మా సర్కారు వచ్చాక పేరు యథతథం..

కేంద్రంలో కాంగ్రెస్ సారథ్యంలో సర్కారు ఏర్పడిన తర్వాత నరేగా - మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును తిరిగి పునరుద్ధరిస్తామని, ఈ మేరకు రైతులు, కూలీలు, కార్మికులు, ప్రజలు, ఆందోళన చెందవద్దని కోరుతున్నాం.

# నల్గొండలో బీసీ రాజకీయ స్వాభిమాన గళం

## - పిల్లి రామరాజు యాదవ్





స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలకు పైగా గడిచినా, నల్గొండ శాసనసభ నియోజకవర్గంలో ఒక్క బీసీ నాయకుడిని కూడా ఎమ్మెల్యేగా నిలబెట్టలేకపోవడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా నిలుస్తోంది. జనాభాలో మెజారిటీగా ఉన్న బీసీ వర్గాలు అధికార రాజకీయాల్లో మాత్రం అణచివేతకు గురవుతుండటం తీరని సామాజిక అన్యాయానికి నిదర్శనం.ఎన్నికల సమయంలో బీసీ సమాజం శ్రమ, ఓటుతో పార్టీలు అధికారంలోకి వస్తున్నాయి. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం అదే బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంలో ప్రధాన రాజకీయ పార్టీలు ఘోరంగా విఫలమవుతున్నాయి. ఇది కేవలం రాజకీయ నిర్లక్ష్యం మాత్రమే కాదు ఁ ఇది వ్యవస్థాగత వివక్షకు స్పష్టమైన ఉదాహరణ.ప్రధాన పార్టీల్లో కొందరు ఆధిపత్య వర్గాలు కావాలని బీసీ నాయకులకు టికెట్లు దక్కకుండా అడ్డుపడుతూ, తమ రాజకీయ పట్టు కొనసాగించుకుంటున్నాయి. అంతేకాదు, జిల్లా ప్రెసిడెంట్ వంటి కీలక పదవులు బీసీలకు దక్కినప్పటికీ, ఆ నిర్ణయాన్ని కూడా జీర్ణించుకోలేని మనస్తత్వం కొన్ని వర్గాల్లో ఇంకా కొనసాగుతోంది. బీసీ నాయకత్వం ఎదుగుతుందనే భయం, పార్టీల్లో బీసీల రాజకీయ ఎదుగుదలకు ప్రధాన అడ్డంకిగా మారింది.ఈ అణచివేత రాజకీయాల మధ్యలోనే నల్గొండ రాజకీయాల్లో బీసీ ఆశలకు ప్రతినిధిగా పిల్లి రామరాజు యాదవ్ ఎదిగారు. వ్యవసాయ కుటుంబంలో పుట్టి, రైతుల కష్టాలు, బీసీ వర్గాల వేదనలను అనుభవించిన నాయకుడిగా ఆయన రాజకీయ ప్రయాణం సాగింది. స్థానిక సంస్థల రాజకీయాల నుంచే ప్రస్థానం ప్రారంభించిన ఆయన, నల్గొండ మున్సిపాలిటీలో కౌన్సిలర్‌గా ప్రజల పక్షన నిలబడి పనిచేశారు.2023 శాసనసభ ఎన్నికల్లో ఆయన ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించకపోయినా, నల్గొండలో ఒక బలమైన బీసీ రాజకీయ చైతన్యాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ చైతన్యానికి ప్రత్యక్ష ఫలితంగానే ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో దాదాపు 60 శాతం బీసీ అభ్యర్థులు విజయం సాధించడం గమనార్హం. ఇది బీసీ సమాజం ఇక మౌనంగా ఉండబోదని, తన రాజకీయ హక్కుల కోసం ఐక్యంగా నిలబడుతుందని ఇచ్చిన స్పష్టమైన సంకేతం.
ఇకపై పార్టీల దయాదాక్షిణ్యాల కోసం ఎదురు చూసే కాలం ముగిసింది. పార్టీలకు అతీతంగా బీసీ నాయకత్వాన్ని స్వయంగా నిర్మించుకుని, ఐక్యంగా పోరాడినప్పుడే నల్గొండలో బీసీలకు నిజమైన రాజకీయ భవిష్యత్తు ఉంటుంది.

**"బీసీలకు ఎమ్మెల్యే కావాలి"**

**ఇది కోరిక కాదు, ఇది హక్కు..**


బీసీల రాజకీయ స్వాభిమానానికి ప్రతీకగా, ప్రజల గళంగా పిల్లి రామరాజు యాదవ్ ముందుకు సాగుతున్నారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో ఆయన గెలుపు, నల్గొండలో బీసీల ఐక్యతకు, రాజకీయ చైతన్యానికి ఒక చారిత్రాత్మక మైలురాయిగా మారే అవకాశం ఉంది.

శ్రావణ్ యాదవ్
ఉస్మానియా యూనివర్సిటీ


## బెబ్రాస్ ఇండియా ఛాలెంజ్ లో ర్యాంకులు
# సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం

### - విజేతలకు సర్టిఫికెట్ల ప్రదానం

తంగళ్ళపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,తంగళ్ళపల్లి మండలం,బద్దెనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం అమెరికన్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలోని ఈవై స్కిల్‌బ్రిడ్జ్ ప్రాజెక్ట్‌లో భాగంగా గత నవంబర్‌లో నిర్వహించిన బెబ్రాస్ ఇండియా ఛాలెంజ్ టెస్ట్ ఫలితాలు ప్రకటించబడిన విషయం తెలిసిందే. ఈ పోటీలో పాఠశాల 8వ, 9వ తరగతులకు చెందిన మొత్తం 53 మంది విద్యార్థులు పాల్గొనగా, ర్యాంకులు సాధించిన విద్యార్థులకు తంగళ్లపల్లి మండల విద్యాధికారి బి. రాజు చేతులమీదుగా సర్టిఫికెట్లు అందజేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇలాంటి లాజికల్ థింకింగ్, కంప్యూటేషనల్ స్కిల్స్‌ను పెంపొందించే పోటీలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని పేర్కొని, విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జిల్లా




కో - ఆర్డినేటర్ లంక మహేందర్, క్లస్టర్ కో - ఆర్డినేటర్ మమత, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

# తుది ఓటరు జాబితా తప్పిదాలకు తావు లేకుండా పక్కాగా ఉండాలి

**-కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) ఎలాంటి తప్పిదాలు, పొరపాట్లకు తావు లేకుండా తుది ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయాన్ని కలెక్టర్ గురువారం సందర్శించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, కమిషనర్ శ్రావణి, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ ఎలక్షన్ షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ఒక్కో వార్డు వారీగా ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలని అన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ముసాయిదా జాబితాను ప్రదర్శించాలని, అభ్యంతరాలను స్వీకరించి సకాలంలో వాటిని పరిష్కరించాలని, జనవరి 12వ తేదీన తుది ఓటరు జాబితా వెలువరించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ఒక్క ఓటు కూడా ఎంతో కీలకం అయినందున, అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు జాబితా నుండి తప్పిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అదే సమయంలో బోగస్ ఓటర్లకు తావు లేకుండా క్షేత్రస్థాయిలో నిశిత పరిశీలన జరపాలని ఆదేశించారు. ఉద్దేశ్యపూర్వకంగా, నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ అనవసర తప్పిదాలకు తావు కల్పిస్తే, సంబంధిత బూత్ లెవెల్ అధికారులను, సూపర్వైజర్లను, ఇతర అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని అన్నారు. తుది జాబితా వెలువరించడానికి ముందే సవరించిన డ్రాఫ్ట్ పబ్లికేషన్ ను ర్యాండమ్ గా చెక్ చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అవసరమైతే రెవెన్యూ అధికారుల సహకారం తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటించాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. పారదర్శకతను పాటిస్తూ, అప్రమత్తతతో ఎన్నికల విధులను నిర్వర్తించాలని హితవు పలికారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎలక్షన్ షెడ్యూల్ వెలువడిన నాటి నుండి, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో తహసిల్దార్ సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత ను మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల జిల్లా తెలంగాణ జర్నలిస్టుల సంక్షమ సంఘం (టీ జే ఎస్ ఎస్) కార్యవర్గం



జగిత్యాల జిల్లా (ప్రశ్న న్యూస్) తెలంగాణ జర్నలిస్టుల సంక్షమ సంఘం (టీ జే ఎస్ ఎస్) జగిత్యాల జిల్లా కార్యవర్గం, జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత ను మర్యాదపూర్వకంగా కలిశారని ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత కు పూల మొక్క ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారని తెలంగాణ జర్నలిస్టుల సంక్షమ సంఘం (టీ జే ఎస్ ఎస్) జగిత్యాల జిల్లా ఇంచార్జి, టీ జే ఎస్ ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకుల సంజయ్ రెడ్డి, తెలంగాణ జర్నలిస్టుల సంక్షమ సంఘం జిల్లా అధ్యక్షుడు రాచమల్ల సుభాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దారుకోట శేఖర్, ప్రధాన కార్యదర్శి ఆర్ .రాజేందర్, సంయుక్త కార్యదర్శులు ముదాం శ్రీనివాస్ ,గిద్దె తిరుపతి, సిగిరి రాజరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జంగా శ్రీనివాస్ , కార్యవర్గ సభ్యులు లింగా వెంకటేశ్వర్ రెడ్డి, కాసిరెడ్డి నాగరాజు, ఏనుగుల లక్ష్మనారాయణ, రాడే శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.

# విద్యార్థి జన సమితిలో భారీగా చేరికలు



తార్నాక(ప్రశ్న న్యూస్) ఉస్మానియా యూనివర్సిటీలోని పలు కళాశాలల విద్యార్థులు భారీగా విద్యార్థి జన సమితిలో చేరారు. తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం సమక్షంలో విద్యార్థి జన సమితి రాష్ట్ర అధ్యక్షులు మాసంపల్లి అరుణ్ కుమార్‌లి ఆధ్వర్యంలో ఓయూ లా కాలేజీ విద్యార్థి చెరుకు శివ నాయకత్వంలో టీజేఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ డబ్బు లేని రాజకీయాలు చేయడానికి విద్యార్థులు, యువత ముందుకు రావాలన్నారు. దీనికి సరైన వేదిక టీజేఎస్ పార్టీనే అన్నారు. టీజేఎస్ పార్టీ గత ఏడేళ్లుగా ప్రజా సమస్యల పట్ల పోరాటం చేస్తుందన్నారు. విద్యార్థుల సమస్యలు, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జన సమితి రాష్ట్ర కార్యదర్శి రవి నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా న్యాయవాదులకు ముగ్గుల పోటీలు



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి ముగ్గుల పోటీలు, పురుష న్యాయవాదులకు క్రికెట్,చెస్,క్యారం వంటి సాంస్కృతికఉక్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని కోర్టు ఆవరణలో మహిళా న్యాయవాదులు అందమైన ముగ్గులు వేసి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. అనంతరం కోర్టు సమీపంలోని గ్రౌండ్‌లో క్రికెట్ ప్రాక్టీస్ నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా న్యాయమూర్తులు అజయ్ కుమార్ జాదవ్, జ్యోతిర్మయి హాజరై, ముగ్గుల పోటీలో విజేతల పేర్లను న్యాయ నిర్ణేతలుగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రతినిధులు, సీనియర్ఉజూనియర్ న్యాయవాదులు, కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్పంచ్ పెంచాల సౌమ్య -మహేష్ ప్రత్యేక చొరవతో

# డ్రైనేజీ అడ్డంకులు తొలగింపు - ప్రజల హర్షం

- **బూరుగుపల్లి 8వ వార్డులో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం**
- **ప్రజల పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలం**
- **బూరుగుపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం**




బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, బూరుగుపల్లి గ్రామంలోని 8వ వార్డులో గురువారం గ్రామ సర్పంచ్ పెంచాల సౌమ్యఉమహేష్, ఉపసర్పంచ్ కల్లెపల్లి చంద్రయ్య, స్థానిక వార్డు సభ్యులు బరిగె రాధా - రమేష్ తదితర పాలకవర్గం సభ్యుల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. డ్రైనేజీల్లో మురికినీరు నిలిచిపోకుండా, మట్టిఉరాళ్లతో కూరుకుపోయి అడ్డంకిగా మారిన వ్యర్థాలను తొలగించి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచారు.ఈ సందర్భంగా పాలకవర్గం సభ్యులు మాట్లాడుతూ "వర్షాకాలంలో నీటి నిల్వలు ఏర్పడకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి వార్డులో డ్రైనేజీ నిర్వహణకు ప్రాధాన్యం ఇస్తాం. పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలం అనే లక్ష్యంతో అవసరమైన చోట సొంత నిధులు కూడా వినియోగించి సమస్యలను పరిష్కరిస్తాం. గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం అవసరం" అని తెలిపారు.అనంతరం పలువురు వార్డు ప్రజలు మాట్లాడుతూ "ఎప్పటి నుంచో ఉన్న డ్రైనేజీ సమస్యకు పరిష్కారం లభించింది. వెంటనే స్పందించి పనులు చేయించిన పాలకవర్గానికి కృతజ్ఞతలు. ఇలాంటి క్షేత్రస్థాయి పర్యవేక్షణ కొనసాగితే గ్రామం మరింత పరిశుభ్రంగా ఉంటుంది" అని హర్షం వ్యక్తం చేసి, సర్పంచ్, పాలకవర్గం సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెంచాల సౌమ్య - మహేష్, ఉప సర్పంచ్ కల్లెపల్లి చంద్రయ్య, వార్డు సభ్యులు అతికం రాజశేఖర్ గౌడ్, బరిగె రాధా - రమేష్,కొలుపుల మల్లేశం,మ్యాన వర్షిత - వెంకటేష్, పెరుక గౌతమి - మహేష్ - ,కల్లెపల్లి మమత - శంకర్,అక్కరాజు తిరుపతి,గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్,గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానిక వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కనుమరుగైన తోకలేని పిట్ట

## పోస్టుబాక్సులెక్కడా..?

**నేటి సేవలు మధుర జ్ఞాపకం మాత్రమే**

**కుటుంబంతో ఆత్మీయ ఆనందాలను పంచుకున్న లేఖలు**







మేడ్చల్ (ప్రశ్న న్యూస్) సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన తర్వాత వాటికి విలువ తగ్గింది. అలానే రెండు నెలల కిందట వాటి సేవలు నిలిపి వేయడంతో కనుమరుగైంది. ప్రస్తుతం ఒక తరానికి ఇవి మధుర జ్ఞాపకాలుగా మిగిలిపోయాయి. నేటి తరానికి ఓ యూట్యూబ్, వెబ్ లో కనిపించే బొమ్మగా మిగిలింది. అవే తపాల బాక్సు ! లేఖలు, పార్శిళ్లు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చేరవేయాలనే తపాలా వ్యవస్థ ఏర్పాటయింది. నాటి తపాలా సేవలు పోస్ట్ బాక్స్ ఉత్తరాల మధ్య అనుబంధాన్ని సంక్షిప్తంగా తెలుసుకుందాం. కుటుంబంతో ఆత్మీయ నేస్తంగా అల్లుకొని, వారి సంతోషాలని, బాధలని, ఆనందాలని అక్షరాల స్పర్శతో మనసుని చేరిన ఆత్మీయ నేస్తం ఉత్తరం. విద్యార్థులకి రెక్కలు లేని పక్షిగా, భార్యాభర్తలకి ఆత్మీయ సఖిగా, వృద్ధాప్యంలో ఉన్న పెద్దవారికి పెద్ద కొడుకుగా ఉత్తరం ఉండేది. అంతేకాదు నిరుద్యోగులకి ఆశల పల్లకిగా, దేశ రక్షణలో నిమగ్నమైన సైనికునికి ఆత్మబంధువుగా, ఎన్నో విధాలుగా చేరువైన ఉత్తరం నేడు ఆధునిక ప్రపంచంలో తన అస్తిత్వాన్ని వెతుకుతున్న పరిస్థితి. భారతదేశంలో ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధ్వర్యంలో 1764-1766 మధ్య ముంబై, చెన్నై, కోల్కతాలో మొట్టమొదటి పోస్టాఫీసులు ప్రారంభమయ్యాయి. క్రమంగా పోస్టుబాక్సులు అనేవి లేఖలు వేయడానికి, అందుకున్న లేఖలను తీసుకుని ఇతరులకు పంపించడానికి ఉపయోగపడే ఒక ముఖ్యమైన సాధనంగా మారాయి. సెల్ ఫోన్ విస్తృతి, వాట్సాప్ తదితర సాంకేతిక లేని రోజుల్లో ఒకరి క్షమ సమాచారం మరొకరు తెలుసుకునేందుకు తపాల వ్యవస్థ ఓ పెద్దదిక్కుగా ఉండేది. ఉత్తరాలు రాసి పోస్ట్ బాక్స్ లో వేస్తే చేరాల్సిన చోటికి తపాలా శాఖ చేరవేసేది. తిరిగి అక్కడి నుండి ప్రత్యుత్తరం వచ్చేది . ఇలా ఒకరినొకరి యోగ క్షమాలు తెలుసుకునే వారు. ప్రత్యుత్తరం కాస్త ఆలస్యమైనా నా ఉత్తరం అక్కడికి చేరిందో లేదో ఎందుకో నాకు తిరిగి ఉత్తరం రాలేదు అని ఆందోళన చెందడం, ఆలోచించడం అప్పట్లో సర్వసాధారణం. ఎందరో ప్రేమికులను కలిపే ఒక వేదికగా కూడా ఉత్తరాలు ఉండేవి. ఒకానొక కాలంలో ప్రేమలేఖలకు ఉండే క్రేజీ అంతా ఇంత కాదు. కానీ ఈ రోజుల్లో ఆ ఉత్తరాలు పోస్ట్ బాక్స్ కనిపించడం లేదు. సాంకేతికత పెరిగిన తర్వాత ఉత్తరాలు రాసుకునే పద్ధతి మానుకున్నారు. సెల్ ఫోన్ వచ్చిన తర్వాత ఉత్తరాలు రాసుకునే వారి సంఖ్య తగ్గింది. వాట్సాప్ వచ్చిన తర్వాత పూర్తిగా ఉత్తరాల వైపు చూడటం మానేశారు నేటి తరం. దీంతో పోస్టు బాక్సు వినియోగం కనుమరుగైంది.

# ఘనంగా మైత్రి షాపింగ్ మాల్ ప్రారంభం

- **నాయుడుపేట లో సందడి చేసిన సీనీ తారలు**
- **సినీ హీరోయిన్ పాయల్ రాజ్ పుత్, నటి అనసూయ**
- **భారీగా తరలివచ్చిన అభిమానులు.. జోష్ నింపిన సినీతారలు**





నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)నాయుడుపేట లో సినీ హీరోయిన్ పాయల్ రాజ్ పుత్, నటి అనసూయ లు సందడి చేశారు. పట్టణంలోని ఇండియన్ బ్యాంకు ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన మైత్రి షాపింగ్ మాల్ ను ప్రారంభించారు. సినీ హీరోయిన్ లు నాయుడుపేట రకు రావడం తో వారిని చూసేందుకు ప్రజలు అధిక సంఖ్య లో తరలి వచ్చారు. నాయుడుపేట లో సినీ హీరోయిన్ పాయల్ రాజ్ పుత్, సినీ నటి అనసూయ లు సందడి చేశారు. పట్టణంలోని ఇండియన్ బ్యాంకు ఎదురుగా నూతనంగా మైత్రి షాపింగ్ మాల్ ను ప్రారంభించారు. ఈ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి సినీ హీరోయిన్ పాయల్ రాజ్ పుత్, అనసూయ లు నాయుడుపేట రకు రావడం తో వారిని చూసేందుకు ప్రజలు అధిక సంఖ్య లో తరలి వచ్చారు. ముందుగా రిబ్బన్ కట్ చేసి షాపింగ్ మాల్ ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. సినీ హీరోయిన్ పాయల్ రాజ్ పుత్, అనసూయ,రాకతో యువత కేరింతలు, ఈలలతో ఆ ప్రాంతమంతా హోరెత్తింది. కాసేపు స్టేజీపై నుంచి ప్రజలకు అభివాదం చేశారు. ఆమెతో సెల్ఫీలు దిగేందుకు అభిమానులు పోటీపడ్డారు. ఈ షాపింగ్ మాల్ కలెక్షన్స్ వినియోగదారులను కట్టిపడిసే విధంగా ఉందని సీనీ హీరోయిన్ పాయల్ రాజ్ పుత్, అనసూయ, తెలిపారు.

నాయుడుపేట కురావడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అధునాతన కలెక్షన్స్, నూతన వెరైటీలతో అతిపెద్ద స్టోర్గా మైత్రిషాపింగ్ మాల్ అవతరించిందని చెప్పారు. ముందస్తుగా ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల జిల్లా

# తెలంగాణ జర్నలిస్టుల సంక్షమ సంఘం(టీ జే ఎస్ ఎస్) కార్యవర్గం



జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్) తెలంగాణ జర్నలిస్టుల సంక్షమ సంఘం (టీ జే ఎస్ ఎస్) జగిత్యాల జిల్లా కార్యవర్గం, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారని ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు పూల మొక్క ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారని తెలంగాణ జర్నలిస్టుల సంక్షమ సంఘం (టీ జే ఎస్ ఎస్) జగిత్యాల జిల్లా ఇంచార్జి, టీ జే ఎస్ ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకుల సంజయ్ రెడ్డి, తెలంగాణ జర్నలిస్టుల సంక్షమ సంఘం జిల్లా అధ్యక్షుడు రాచమల్ల సుభాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దారుకోట శేఖర్, ప్రధాన కార్యదర్శి ఆర్ .రాజేందర్, సంయుక్త కార్యదర్శులు ముదాం శ్రీనివాస్ ,గిద్దె తిరుపతి, సిగిరి రాజరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జంగా శ్రీనివాస్ , కార్యవర్గ సభ్యులు లింగా వెంకటేశ్వర్ రెడ్డి, కాసిరెడ్డి నాగరాజు, ఏనుగుల లక్ష్మనారాయణ, రాడే శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.



# ఆ కాల్ వస్తే స్కామ్ కాల్ అనుకున్నాను

యంగ్ బ్యూటీ మాళవిక మోహనన్ ప్రజెంట్ 'రాజా సాబ్' మూవీలో నటిస్తోంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ భారీ చిత్రం ప్రస్తుతం విడుదలకు సిద్ధంగా ఉంది. ఇక ఈ సినిమాలో నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ లు కూడా హీరోయిన్లుగా నటిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టి.జి.విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఈ సినిమాను పూర్తి హారర్ కామెడీ జోనర్‌లో రూపొందించారు మేకర్స్. దీంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో సాలిడ్ బజ్ క్రియేట్ అయింది. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ ఈ సినిమాపై అంచనాలను రెట్టింపు చేశాయి. అయితే ఈ మూవీ జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానున్నది. ఈ క్రమంలో ప్రమోషన్స్ జోరు పెంచిన మాళవిక వరుస ఇంటర్వ్యూలో పాల్గొంటూ ఆసక్తికర విషయాలను పంచుకుంటుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ అమ్మడు మాట్లాడుతూ.. 'ప్రభాస్ సినిమాలో నటిస్తారా అని ఫోన్ వస్తే స్కామ్ కాల్ అనుకున్నాను. ఎందుకంటే స్టార్టింగ్‌లో హీరో విజయ్ దేవరకొండతో నాకు సినిమాలో నటించే అవకాశం వచ్చింది. అయితే అప్పటికే అతనితో నాకు మంచి స్నేహం ఉండడం, మైత్రీ లాంటి పెద్ద నిర్మాణ సంస్థ ఆ సినిమాను ప్రొడ్యూస్ చేస్తుండడంతో సంతోషంగా ఆ మూవీ ఒప్పుకున్నాను. అయితే విజయ్ ఆ సినిమా బదులు లైగర్ చేయాలని అనుకోవడంతో కొంత షూటింగ తర్వాత ఆ సినిమా ఆగింది.

అలా నా తెలుగు డెబ్యూ అప్పుడు మిస్సయింది. తర్వాత సలార్ సినిమాకు నాతో టీం సంప్రదింపులు జరిపిన మాట వాస్తవమే.. కానీ అగ్రిమెంట్ లాంటిదేమీ జరగలేదు.. డేట్లు సర్దుబాటు కాకపోవడం, వేరే ఇబ్బందుల వల్ల నేను ఆ సినిమా చేయలేకపోయాను. ఆఫ్టర్ 8 మంత్స్ తర్వాత రాజా సాబ్ మూవీ కోసం కాల్ వచ్చింది. అందుకే నేను స్కామ్ కాల్ అనుకున్నాను. కానీ రాజాసాబ్ లాంటి మూవీతో తెలుగులోకి అరంగేట్రం చేయడం చాలా ఆనందంగా ఉంది' అని ఆమె చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆమె చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి.

## సీతా పయనం.. అస్సలు సినిమా ఇదే..



మల్టీ టాలెంటెడ్ నటుడు, దర్శకుడు యాక్షన్ కింగ్ అర్జున్ దర్శకత్వంలో రాబోతున్న కొత్త సినిమా 'సీతా పయనం'. శ్రీ రామ్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్ పై తెరకెక్కుతున్న ఈ సినిమాలో యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య అర్జున్ ప్రధాన పాత్రలో నటించగా.. నిరంజన్, సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. యాక్షన్ కింగ్ అర్జుతోపాటు అతని మేనల్లుడు యాక్షన్ ప్రిన్స్ ధ్రువ సర్జా స్పెషల్ కామియో చేస్తున్నారు. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్న మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా.. ఈ సినిమాను ఫిబ్రవరి 14న రిలీజ్ చేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలో చిత్ర ప్రమోషన్స్ కూడా మొదలుపెట్టిన మేకర్స్.. తాజాగా ఈ సినిమా నుంచి 'అస్సలు సినిమా' అనే సాంగ్ రిలీజ్ చేశారు. 'ఆహా ఓహో అంటాడు.. అందం నీదే అంటాడు' అనే పదాలతో మొదలైన ఈ సాంగ్ ఊపుతెప్పించే లిరిక్స్‌తో ఆకట్టుకుంటోంది. చంద్రబోస్ లిరిక్స్ అందించిన ఈ పాటను శ్రీయ ఘోషల్ పాడారు..

## అప్పటి వరకు అబ్బాయిల జోలికి వెళ్లను..



'పెళ్లి సందడి' మూవీతో టాలీవుడ్ ఇండస్ట్రీకి హీరోయిన్‌గా పరిచయమైన యంగ్ బ్యూటీ శ్రీలీల గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. ప్రస్తుతం శివ కార్తికేయన్ సరసన 'పరాశక్తి' మూవీలో నటిస్తోంది. సుధా కొంగర దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో.. రవి మోహన్, అథర్వ మురళి ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. అయితే ఈ సినిమా సంక్రాంతి కానుకగా.. జనవరి 10న థియేటర్స్‌లో విడుదల కాబోతుంది. ఈ క్రమంలో.. ప్రమోషన్స్ జోరు పెంచిన శ్రీలీల వరుస ఇంటర్వ్యూలో పాల్గొని సినిమా గురించి వ్యక్తిగత విషయాల గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేస్తుంది. ఇందులో భాగంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని ఈ చిన్నది తన పెళ్లి పై షాకింగ్ కామెంట్స్ చేసింది. ఆమె మాట్లాడుతూ.. 'నాకు ప్రస్తుతం 24 సంవత్సరాలే. నాకు 30 ఏళ్లు దాటేవరకూ పెళ్లి చేసుకోను. కాబట్టి ఇప్పుడే అబ్బాయిల జోలికి వెళ్లదలుచుకోలేదు. ప్రజెంట్ నేను లవ్‌లో ఉన్నానని అందరూ అనుకుంటున్నారు. నేను ఎక్కడికెళ్లినా మా అమ్మ నా వెంట వస్తుంది. అలాంటప్పుడు నేనెలా ప్రేమలో పడగలను. యూఎస్ వెళ్లినప్పుడు కూడా ఆమె నాతోనే ఉంది. అయినా నాపై రూమర్స్ వస్తూనే ఉన్నాయి' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆమె చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్‌గా మారాయి.



## కత్రినా.. భావోద్వేగ పోస్ట్

బాలీవుడ్ స్టార్ కపుల్ విక్కీ కౌశల్– కత్రినా కైఫ్ దంపతులు తల్లిదండ్రులైన సంగతి తెలిసిందే. నవంబర్ 7న తమ మొదటి సంతానాన్ని ప్రపంచంలోకి స్వాగతించిన ఈ జంట, ఇప్పుడు మరోసారి అభిమానులకు సంతోషకరమైన అప్‌డేట్ ఇచ్చారు. నిన్నటితో వారి కుమారుడికి రెండు నెలలు పూర్తవడంతో, సోషల్ మీడియా వేదికగా అతన్ని ప్రపంచానికి పరిచయం చేశారు. ముఖం మాత్రం చూపించకుండా, బాబు పేరును అధికారికంగా వెల్లడించారు. గత ఏడాది సెప్టెంబర్ 2025లోనే కత్రినా ప్రెగ్నెన్సీని విక్కీ, కత్రినా అభిమానులతో పంచుకున్నారు. ఆ సమయంలో ఒక అందమైన పోలరాయిడ్ ఫోటోను షేర్ చేస్తూ, తమ జీవితంలో కొత్త అధ్యాయం మొదలవుతోందని చెప్పారు. అప్పటి నుంచి బిడ్డ రాక కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూశారు. ఇప్పుడా నిరీక్షణకు ముగింపు పలుకుతూ, తమ కొడుకుకు 'విహాన్ కౌశల్' అనే ప్రత్యేకమైన పేరు పెట్టినట్లు వెల్లడించారు.

ఈ విషయాన్ని ప్రకటిస్తూ కత్రినా ఇన్‌స్టాగ్రామ్‌లో భావోద్వేగంగా పోస్ట్ చేశారు. "మా వెలుగు కిరణం విహాన్ కౌశల్. ప్రార్థనలు ఫలించాయి. జీవితం ఎంతో అందమైనది. మా ప్రపంచం ఒక్క క్షణంలోనే పూర్తిగా మారిపోయింది" అని రాసుకొచ్చారు. ఈ మాటలు అభిమానుల మనసులను తాకాయి.పోస్ట్‌లో విక్కీ, కత్రినా తమ కొడుకు ముఖాన్ని బయటపెట్టలేదు. అయితే ఒక అందమైన ఫ్యామిలీ ఫోటోను మాత్రం షేర్ చేశారు. ఆ ఫోటోలో విక్కీ, కత్రినా చేతుల మధ్య చిన్నారి విహాన్ చేయి కనిపిస్తోంది. ఈ సింపుల్ కానీ ఎమోషనల్ ఫోటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, విహాన్ అనే పేరు విక్కీ అభిమానులకు ఇప్పటికే పరిచయమే. 2019లో విడుదలైన సూపర్ హిట్ చిత్రం 'ఉరి: ది సర్జికల్ స్ట్రైక్' లో విక్కీ కౌశల్ పోషించిన పాత్ర పేరు మేజర్ విహాన్ సింగ్ షెర్గిల్.

## 'జన నాయగన్'

### - ఇలా వాయిదా వేశారేంటి..



కోలీవుడ్ స్టార్ విజయ్ నటించిన తాజా చిత్రం 'జన నాయగన్' విడుదలకు ముందు అనూహ్యంగా అడ్డంకులు ఎదుర్కొంది. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్‌ను సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావించారు. అయితే సెన్సార్ ప్రక్రియ పూర్తికాకపోవడంతో విడుదలపై అనిశ్చితి నెలకొంది. విడుదలకు మరికొన్ని గంటలే మిగిలి ఉన్న సమయంలోనే సినిమాను వాయిదా వేస్తున్నట్లు నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ అధికారికంగా ప్రకటించింది. కోలీవుడ్ స్టార్ విజయ్ నటించిన తాజా చిత్రం 'జన నాయగన్' విడుదలకు ముందు అనూహ్యంగా అడ్డంకులు ఎదుర్కొంది. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్‌ను సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావించారు. అయితే సెన్సార్ ప్రక్రియ పూర్తికాకపోవడంతో విడుదలపై అనిశ్చితి నెలకొంది. విడుదలకు మరికొన్ని గంటలే మిగిలి ఉన్న సమయంలోనే సినిమాను వాయిదా వేస్తున్నట్లు నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ అధికారికంగా ప్రకటించింది. కొన్ని అనివార్య పరిస్థితుల కారణంగా ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని, త్వరలోనే కొత్త విడుదల తేదీని వెల్లడిస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు సంస్థ విడుదల చేసిన ప్రకటనలో అభిమానులు, ప్రేక్షకులు చూపుతున్న ప్రేమ, ఉత్సాహం తమకు ఎంతో విలువైనదని పేర్కొంటూ, కొంత ఓపికతో వేచి ఉండాలని విజ్ఞప్తి చేసింది. 'జన నాయగన్' విజయ్ కెరీర్‌లో చివరి చిత్రంగా ప్రచారం పొందుతున్న నేపథ్యంలో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే సెన్సార్ సర్టిఫికెట్ విషయంలో సమస్యలు తలెత్తడం మేకర్స్‌కు తలనొప్పిగా మారింది. గత ఏడాది డిసెంబరులో ఈ సినిమాను సెన్సార్‌కు పంపినప్పుడు, కొన్ని సన్నివేశాలు మరియు డైలాగ్స్‌పై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. కొన్ని సీన్స్ తొలగించాలని, మరికొన్ని డైలాగ్స్‌ను మ్యూట్ చేయాలని సెన్సార్ బోర్డు సూచించినట్లు సమాచారం. సూచనల మేరకు మార్పులు చేసిన అనంతరం మళ్లీ సినిమాను సెన్సార్‌కు సమర్పించినప్పటికీ, బోర్డు నుంచి స్పష్టమైన స్పందన రాకపోవడంతో పరిస్థితి మరింత సంక్లిష్టమైంది.

## 'పరాశక్తి' సినిమాకు సెన్సార్ చిక్కులు..



శివకార్తికేయన్ నటించిన మోస్ట్ అవేటెడ్ పీరియడ్ డ్రామా 'పరాశక్తి' సెన్సార్ క్లియరెన్స్ విషయంలో ప్రస్తుతం సస్పెన్స్ కొనసాగుతోంది. విజయ్ నటించిన 'జననాయగన్' మాదిరిగానే ఈ సినిమా కూడా సెన్సార్ ఆలస్యం కారణంగా విడుదల వాయిదా పడుతుందా అనే వార్తలు ప్రస్తుతం వైరలవుతున్నాయి. శివకార్తికేయన్ కెరీర్‌లోనే భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ పీరియడ్ డ్రామా సెన్సార్ సర్టిఫికేట్ దగ్గర ఆగిపోయింది. దీనికి ప్రధాన కారణాలు ఏంటి అనేది చూసుకుంటే. 1960ల నాటి హిందీ వ్యతిరేక ఉద్యమాల నేపథ్యంలో ఈ సినిమా రూపొందిందినట్లు తెలుస్తుంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఈ అంశం చర్చనీయాంశంగా మారే అవకాశం ఉండటంతో, సెన్సార్ బోర్డు (అఃఈఅ) ఈ చిత్రాన్ని రివైజింగ్ కమిటీకి సిఫార్సు చేసినట్లు సమాచారం. అలాగే ఈ సినిమా జనవరి 10న గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. అయితే ఇవాళ (జనవరి 8) వరకు సర్టిఫికేట్ అందకపోవడంతో చిత్ర బృందం తీవ్ర ఆందోళనలో ఉంది. ఒకవేళ రేపటిలోగా క్లియరెన్స్ రాకపోతే మేకర్స్ కోర్టును ఆశ్రయించే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. దళపతి విజయ్ నటిస్తున్న 'జననాయగన్' ఇప్పటికే సెన్సార్ సమస్యలతో న్యాయపోరాటం చేస్తోంది. ఇప్పుడు శివకార్తికేయన్ సినిమా కూడా అదే పరిస్థితులను ఎదుర్కోవడంతో అభిమానులు నిరాశ చెందుతున్నారు. సాధారణంగా స్టార్ హీరోల సినిమాలకు వారం ముందే బుకింగ్స్ షురూ అవుతాయి.

# దేశాయిపల్లి శివారులో కత్తి దాడి ఘటన

# ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలంలోని దేశాయిపల్లి గ్రామ శివారులో బుధవారం కత్తి దాడి ఘటన చోటుచేసుకుంది. నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గండి శ్రీధర్ అనే వ్యక్తి, అదే గ్రామానికి చెందిన సావనపెల్లి శశి ప్రీతమ్ పై కత్తితో దాడి చేయగా, బాధితుడికి రక్తగాయాలు అయ్యాయి. ఈ ఘటనపై బాధితుడి తండ్రి ఫిర్యాదు మేరకు బోయినిపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు.కేసు నమోదైన నేపథ్యంలో గురువారం వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఆయనతో పాటు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీనివాస్, బోయినిపల్లి ఎస్ఐ ఎన్. రమకాంత్ హాజరయ్యారు.ఈ ఘటనపై పోలీసులు లోతైన దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# ఓటీపీ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

- వేములవాడ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ : చల్లా వెంకట్రాజం
- మర్రిపల్లిలో "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప కార్యక్రమం
- సైబర్ నేరాలపై అవగాహన



వేములవాడ (ప్రశ్న న్యూస్) సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచే లక్ష్యంతో చేపట్టిన "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప అనే ప్రత్యేక కార్యక్రమం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆరు వారాల ప్రత్యేక ప్రచారంలో భాగంగా వేములవాడ రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో మర్రిపల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో మహిళ రక్షణ,పిల్లల సంరక్షణ అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ ఎస్ఐ చల్లా వెంకట్రాజం మాట్లాడుతూ, ఓటీపీ(వన్ టైం పాస్ వర్డ్) ఫ్రాడ్,డిజిటల్ అరెస్ట్, బెట్టింగ్ యాప్స్, డేటింగ్ యాప్ మోసాలు, సైబర్ బుల్లీయింగ్ వంటి నేరాలపై జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ సైబర్ నేరాలపై విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మర్రిపల్లి గ్రామ సర్పంచ్ లాస్య - ప్రణీత్, స్కూల్ ఇంచార్జి నవ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిర్వాసితుల సమస్యలపై కేంద్రమంత్రి బండిని కలిసిన నీలోజిపల్లి సర్పంచ్ అనుముల భాస్కర్

- మధ్య మానేరు నిర్వాసితుల సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తానని సంజయ్ హామీ
- సర్పంచ్ భాస్కర్ కు కేంద్రమంత్రి ఘన సన్మానం - శుభాకాంక్షలు



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ గురువారం కరీంనగర్లో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మధ్య మానేరు జలాశయం ముంపుకు గురైన నిర్వాసితుల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, అలాగే నీలోజిపల్లి గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన కేంద్రమంత్రి సంజయ్ కుమార్, అన్ని సమస్యల పరిష్కార దిశగా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం సర్పంచ్ అనుముల భాస్కర్ను కేంద్రమంత్రి శాలువాతో ఘనంగా సన్మానించి, సర్పంచ్ ఎన్నికల్లో గెలుపుపై అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ జర్నలిస్టుల సంక్షమ సంఘం (టీ జే ఎస్ ఎస్) జగిత్యాల జిల్లా కార్యవర్గం



జగిత్యాల జిల్లా (ప్రశ్న న్యూస్)తెలంగాణ జర్నలిస్టుల సంక్షమ సంఘం (టీ జే ఎస్ ఎస్) జగిత్యాల జిల్లా కార్యవర్గం, జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారని ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను శాలువాతో సత్కరించారని, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారని తెలంగాణ జర్నలిస్టుల సంక్షమ సంఘం (టీ జే ఎస్ ఎస్) జగిత్యాల జిల్లా ఇంచార్జి, టీ జే ఎస్ ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకుల సంజయ్ రెడ్డి, తెలంగాణ జర్నలిస్టుల సంక్షమ సంఘం జిల్లా అధ్యక్షుడు రాచమల్ల సుభాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దారుకోట శేఖర్, ప్రధాన కార్యదర్శి ఆర్ .రాజేందర్, సంయుక్త కార్యదర్శులు ముదాం శ్రీనివాస్ ,గిద్దె తిరుపతి, సిగిరి రాజరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జంగా శ్రీనివాస్ , కార్యవర్గ సభ్యులు లింగా వెంకటేశ్వర్ రెడ్డి, కాసిరెడ్డి నాగరాజు, ఏనుగుల లక్ష్మనారాయణ, రాదే శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే,విప్ ఆది నాయకత్వంలో ఆదర్శ గ్రామాలు
- యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు : న్యాత నవీన్
- కోనరావుపేట మండలంలో కాంగ్రెస్ శ్రేణుల పర్యటన
- విజేతలకు యూత్ కాంగ్రెస్ అభినందనలు - సన్మానం





కోనరావుపేట / వేములవాడ (ప్రశ్న న్యూస్) గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు గొప్ప అవకాశం లభించిందని, ప్రభుత్వం అందించే సహకారంతో ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్ ఆకాంక్షించారు. కోనరావుపేట మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన సర్పంచ్లను ఆయన గురువారం మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ?ఈ సందర్భంగా ఆయన మామిడిపల్లి, బావుసాయిపేట్, లచ్చపేట తండా, కోనరావుపేట, ఎగ్లాస్ పూర్, మల్కపేట, మర్తన్నపేట, రామన్నపేట్, నాగారం, అజ్మీర తండా గ్రామాల్లో పర్యటించారు. గెలిచిన సర్పంచ్లకు శుభాకాంక్షలు తెలుపుతూ, వారి గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై చర్చించారు. ?అనంతరం న్యాత నవీన్ మాట్లాడుతూ.. వేములవాడ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో నియోజకవర్గంలోని పల్లెలన్నీ అభివృద్ధిలో పోటీ పడాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, మౌళిక సదుపాయాల కల్పనకు నిధుల కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధిలో యువత భాగస్వామ్యం కీలకమని, ప్రజాప్రతినిధులతో కలిసి యువజన కాంగ్రెస్ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి ప్రభాకర్, దినేష్ గౌడ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్, వినయ్, పెంట శ్రీకాంత్, సందేల శేషి, వెంకటేష్, బాబు, అష్షు,ఇతర యూత్ కాంగ్రెస్ నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ పర్యటనతో మండలంలోని కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది.

# వోక్సెన్ యూనివర్సిటీలో 'వోక్సెన్ టైమ్స్ వెబ్సైట్ ప్రారంభానికి కేటీఆర్ను కలిసిన గుండు మోక్షత

హైదరాబాద్(ప్రశ్న న్యూస్) వోక్సెన్ యూనివర్సిటీలో ప్రారంభించనున్న అధికారిక 'వోక్సెన్ టైమ్స్ వెబ్సైట్ ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించి తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ని గుండు మోక్షత మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెబ్సైట్ ప్రారంభోత్సవానికి ఆయన సమ్మతి, అందుబాటుపై చర్చించడంతో పాటు, ప్రారంభ కార్యక్రమం యొక్క పూర్తి రూపురేఖలను వివరించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా యువత నాయకత్వం, ఆవిష్కరణలు, డిజిటల్ గవర్నెన్స్ వంటి కీలక అంశాలపై విద్యార్థులతో నిర్మాణాత్మక పరస్పర చర్య (ఇంటరాక్షన్) నిర్వహించే ప్రతిపాదనను మోక్షత వివరించారు. డిజిటల్ యుగంలో యువత పాత్ర, సమకాలీన పరిపాలన విధానాలు, ప్రజాసేవలో సాంకేతికత ప్రాధాన్యత వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా కేటీ రామారావు ఈ కార్యక్రమానికి సానుకూలంగా స్పందిస్తూ, యువతతో మమేకమయ్యే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి అవసరమని అభిప్రాయపడ్డారు. వోక్సెన్ యూనివర్సిటీలో





'వోక్సెన్ టైమ్స్ వెబ్సైట్ ప్రారంభం అభినందనీయమని పేర్కొంటూ, పూర్తి వివరాలను పరిశీలించిన అనంతరం తగిన తేదీ ఖరారు చేస్తామని తెలిపారు. ఈ మర్యాదపూర్వక సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మరెడ్డితో పాటు నాచారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండు రమేష్ గౌడ్ కూడా పాల్గొన్నారు. వారు ఈ కార్యక్రమానికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, విద్యా సంస్థల్లో ఇటువంటి వినూత్న కార్యక్రమాలు యువత భవిష్యత్తుకు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. విద్య, మీడియా, సాంకేతికత, ప్రజాసేవలను సమన్వయం చేస్తూ 'వోక్సెన్ టైమ్స్ వెబ్సైట్ను ఒక ప్రభావవంతమైన డిజిటల్ వేదికగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ ప్రారంభోత్సవాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం వోక్సెన్ యూనివర్సిటీ విద్యార్థులకు విశేష ప్రేరణగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానిక పాగా నియోజకవర్గంలో వెయ్యడానికా

## శ్రీధర్ బాబు ఇలా కాలో మంత్రి వివేక్ పర్యటన. తండ్రి కొడుకులు ఇద్దరూ మంథనిలో పర్యటించడం దేనికి సంకేతం.

మంథని ( ప్రశ్న న్యూస్) మంథని నియోజకవర్గంలో ఆకస్మిక పర్యటనలు చేయడం ఆయన అభిమానులను కలవడం వారి సామాజిక వర్గానికి పరామర్శలను చేయడం అందరిలో కలుపుగోలుగా తిరుగుతూ అందరిని మందలిస్తూ మాట మర్యాద తెలుసుకుంటూ విస్తృతంగా పర్యటిస్తున్నారు. నిన్నటి రోజున మంథనిలో కాంగ్రెస్ నాయకుని కుమారుని వివాహానికి హాజరు కావడం దేనికి నిదర్శనం రోడ్డుమీద తిరుగుతూ అందరిని పలకరిస్తూ బాగున్నారా బాగున్నారా అంటూ మంచి మర్యాదగా అభిమానంగా అందరి తలలో నాలుకగా మంథనిలో పర్యటించారు ఇంకా. రానున్న మునిసిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని లేదా వాళ్ల నాన్నకి ఉన్న ఇమేజ్ ని కాపాడుకోవడానికి తిరుగుతున్నాడా లేదా ఆయన అభిమానాన్ని చురగొనాలని ఈ ప్రాంతం పై పట్టు సాధించాలని ఈ పర్యటన విస్తృతంగా చేస్తున్నారా అని రకరకాలుగా ప్రజల్లో చర్చ జరుగుతుంది. నిరుపేద కుటుంబాలను ఆదుకోవడానికి వివేక్ వాళ్ళ తనయుడు కూడా మంథనిలో పర్యటించి అందరిని పలకరిస్తూ రాయలింగు వారి యొక్క మనవరాలి భర్త చనిపోవడం వారి ఇంటికి వచ్చి మందలించడం ఇవన్నీ మంథనిలో పర్యటించి వారి పట్టు నిలుపుకోవడానికేనా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. వంశీకృష్ణ అమాలి





కార్మికులందరినీ కలిసి వారితోనే మర్యాదగా మాట్లాడి అక్కడినుండి వెళ్ళిపోయినారు. తండ్రి కొడుకుల పర్యటనతో కాంగ్రెస్లో ఏమి జరుగుతుందో అని తెలియక రకరకాలుగా ఊహాగానాలు వెలువడుతున్నాయి మరి ఇలాంటి పర్యటనలు రానున్న రోజుల్లో ఏ పరిణామాలకు దారి తీస్తాయని కాంగ్రెస్లో కలవరం మొదలైంది.

# నమ్మకానికి చిరునామా 'మహావీర్ బ్యాంక్ణ 26 ఏళ్ల ప్రస్థానం పూర్తి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ నగరంలో బ్యాంకింగ్ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మహావీర్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ విజయవంతంగా 26 ఏళ్ల సేవలను పూర్తి చేసుకుంది. 1999లో స్థాపించబడిన ఈ బ్యాంక్, అప్పటి నుండి పారదర్శకత మరియు కస్టమర్ల నమ్మకమే పునాదిగా ఎదుగుతూ వస్తోంది. బేగంబజార్లోని ఫీల్ఖానాలో చిన్న సంస్థగా ప్రారంభమైన మహావీర్ బ్యాంక్, నేడు హైదరాబాద్ అంతటా 11 శాఖలతో తన నెట్వర్క్ను విస్తరించింది. క్రమశిక్షణతో కూడిన నిర్వహణ, ఆర్బీఐ నిబంధనల పాటింపు వల్ల ఈ ప్రాంతంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న కో-ఆపరేటివ్ బ్యాంకుల్లో ఒకటిగా ఇది గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా బ్యాంక్ చైర్మన్ అశోక్ కొఠారీ మాట్లాడుతూ.. గత 26 ఏళ్లుగా మాపై నమ్మకం ఉంచిన కస్టమర్లకు కృతజ్ఞతలు. నైతిక విలువలతో కూడిన బ్యాంకింగ్ సేవలనే మా లక్ష్యం. రాబోయే రోజుల్లో మరిన్ని వినూత్న పథకాలు, డిజిటల్ సేవలతో సామాన్యులకు, వ్యాపారులకు అండగా ఉంటాంది.

## మహావీర్ బ్యాంక్ చైర్మన్గా అశోక్ కొఠారీ ఎన్నిక..

నగరంలోని ప్రముఖ సహకార బ్యాంకింగ్ సంస్థ 'మహావీర్ బ్యాంక్ణ నూతన పాలకవర్గాన్ని ప్రకటించింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బ్యాంక్ చైర్మన్గా అశోక్ కొఠారీ, సీనియర్ వైస్ చైర్మన్గా హరినారాయణ్ వ్యాస్, వైస్ చైర్మన్గా మహావీర్ చంద్ కొఠారీ ఎన్నికయ్యారు. గత 26 ఏళ్లుగా విశ్వసనీయమైన సేవలతో సామాన్యులకు చేరువైన ఈ బ్యాంక్, తాజా ఎన్నికలతో తన నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసుకుంది. మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ విజయ్ కుమార్ చౌదరి పర్యవేక్షణలో బ్యాంక్ కార్యకలాపాలు మరింత వేగవంతం కానున్నాయి. నూతన బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు తమ అనుభవంతో బ్యాంక్ పారదర్శకతను, కస్టమర్ సేవలను ఉన్నత ప్రమాణాలకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించారు. 1999లో స్థాపించబడిన మహావీర్ బ్యాంక్, ప్రస్తుతం హైదరాబాద్ అంతటా 11 శాఖల ద్వారా సేవలు అందిస్తోంది. నగరంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సహకార బ్యాంకుల్లో ఒకటిగా నిలిచిన ఈ సంస్థ, భవిష్యత్తులో డిజిటల్ సేవలను శాఖలను అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాన్ని పలువురు ప్రముఖులు అభినందించారు. హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న మహావీర్ బ్యాంక్, భవిష్యత్తులో మరిన్ని కొత్త శాఖలను






ప్రారంభించి తన సేవలను మరింత విస్తృతం చేయాలని నిర్ణయించింది.

## బీఆర్ఎస్ కంటే ముందే

# కాంగ్రెస్

### - 9 ఉమ్మడి జిల్లాల్లో బహిరంగసభలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ఫిబ్రవరి 3 నుండి 9 వరకు ఉమ్మడి తొమ్మిది జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ నిర్ణయించింది.

ప్రభుత్వం చేపట్టిన సంక్షమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, రాబోయే మున్సిపల్ ఎన్నికలకు కేడర్‌ను సమాయత్తం చేయడమే లక్ష్యంగా ఈ సభలు సాగనున్నాయి.

ఫిబ్రవరి 3న మొదటి సభ మహబూబ్ నగర్‌లో జరగనుంది.

**ప్రభుత్వ విజయాల ప్రచారం కోసం బహిరంగసభలు**

ఈ బహిరంగ సభల ప్రధాన ఉద్దేశ్యం ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేసిన ఆరు గ్యారంటీలు, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్ వంటి పథకాల విజయాలను ప్రజలకు వివరించడం. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో లబ్ధిదారులతో నేరుగా మమేకమై, ప్రభుత్వ పనితీరుపై సానుకూల వ్యతిరేకత లేకుండా చూసుకోవాలని పార్టీ భావిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు, సీనియర్ నాయకులు ఈ సభల్లో పాల్గొంటారు. ప్రతి ఉమ్మడి జిల్లా కేంద్రంలో ఒక భారీ బహిరంగ సభ ఉంటుంది. ఈ సందర్భంగా స్థానిక సమస్యలపై స్పందించడంతో పాటు, నియోజకవర్గాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు సంబంధించి కీలక ప్రకటనలు చేసే అవకాశం ఉంది.

**జల వివాదాలపైనా బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని ప్రయత్నాలు**

ఇటీవలి కాలంలో ప్రధాన ప్రతిపక్షలు ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలను తిప్పికొట్టేందుకు ఈ సభలను వేదికగా మార్చుకోనున్నారు. జల వివాదాలు, నిరుద్యోగ భృతి, ఇతర హామీలపై విపక్షల ఆరోపణలకు ధీటైన సమాధానం ఇచ్చేలా వ్యూహరచన చేస్తున్నారు. మున్సిపల్ , స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్న తరుణంలో, ఈ బహిరంగసభలు పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతాయని కాంగ్రెస్ భావిస్తోంది. పార్టీ శ్రేణులను సమన్వయం చేయడం, ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత బలపరుచుకోవడం ఈ సభల వెనుక ఉన్న అసలు వ్యూహం అని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

**బీఆర్ఎస్ బహిరంగసభలు ఎప్పటి నుంచి.?**

ఇప్పటికే భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ బహిరంగసభలు నిర్వహించాలని ప్లాన్ చేశారు. దక్షిణ తెలంగాణలోని మూడు జిల్లాల్లో బహిరంగసభలను పదిహేను రోజుల్లో నిర్వహిస్తామని రెండు వారాలా కిందట నిర్వహించి ప్రెస్మీట్లో ప్రకటించారు. ఆ తర్వాత బహిరంగసభల నిర్వహణ గురించి పార్టీ నేతలతో మాట్లాడారు. కానీ ఇప్పటి వరకూ తేదీలను ఖరారు చేయలేదు.మహబూబ్ నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో ఈ సభలు పెట్టాలనుకున్నారు. బీఆర్ఎస్ కంటే ముందుగానే కాంగ్రెస్ బహిరంగసభలు పెట్టి బీఆర్ఎస్ చేస్తున్నప్రచారాన్ని తిప్పి కొట్టాలని నిర్ణయించుకుంది. ఏకంగా తొమ్మిది జిల్లాల్లో సభలు పెట్టాలని నిర్ణయించడంతో బీఆర్ఎస్ పార్టీ అంత కంటే ముందే సభలు నిర్వహిస్తుందా లేకపోతే వాయిదా వేసుకుంటుందా అన్నది ఆసక్తికరంగా మారింది.

## కాప్రా సర్కిల్‌లో అక్రమ నిర్మాణాలపై

# చర్యలు ఉండవా.?

### జిహెచ్ఎంసి విస్తరణలో స్తంభించిన పాలన

- సిబ్బంది కొరతతో జిహెచ్ఎంసి లో ఇబ్బంది పడుతున్న ఉన్నతాధికారులు
- స్తంభించిన పాలను అదును చూసుకున్న అక్రమ నిర్మాణాదారులు
- కాప్రా బఫర్ జోన్ లో అక్రమ నిర్మాణం కూల్చివేతలు చేసిన కొనసాగింపు
- అక్రమ నిర్మాణాలకు చైన్ మెన్ ల సహకారం ఎక్కువ అధికారుల ఆదేశాలు తక్కువ
- పర్యవేక్షణ లేకపోవడంతో అక్రమ నిర్మాణాలు జోరు
- ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం రోజు రోజుకి తగ్గుముఖం పడుతున్న అధికారుల్లో చలనం లేదంటున్న ప్రజలు



















**కాప్రా (ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ విస్తరణలో భాగంగా స్తంభించిన పాలనను అదను చూసుకున్న అక్రమ నిర్మాణదారులు చైన్ మెన్ ల సహకారం ఎక్కువ అధికారుల ఆదేశాలు తక్కువ అంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ విస్తరణలో భాగంగా ఉప్పల్ జోన్ కాప్రా, ఘట్కేసర్ సర్కిల్స్ పరిధిలో పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయని కాప్రా బఫర్ జోన్ లో నిర్మాణాలు కొనసాగిస్తు అధికారులకు సవాలుగా మారిన అక్రమ నిర్మాణాలపై పర్యవేక్షణ లేకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ షెడ్ల నిర్మాణం, అక్రమ భవనాల నిర్మాణానికి అధికారులు చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశాలు ఇవ్వకపోవడంతో చైన్ మెన్ ల సహకారంతో అక్రమ భవనాలకు రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయంటూ, ఇతర సర్కిల్ల కమిషనర్ల అండదండలు ఉన్నాయంటూ కొన్ని నిర్మాణాలు ఇలా ఏదో సాకుగా చెబుతూ అక్రమ నిర్మాణాలకు చైన్ మెన్ ల సహకరిస్తున్నారంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయని స్థానికులు అంటున్నారు. ఫీల్డ్ ను పర్యవేక్షించే చైన్ మెన్ ల హకారం లేకపోతే అంత పెద్ద పెద్ద భవనాలు ఎలా పూర్తి అవుతాయని, వాళ్లకు ముడుపులు ముట్టకుంటే ఊరుకుంటారా.? అని స్థానికులు ఆరోపిస్తున్నారు. చైన్ మెన్ ల సహకారం మెండుగా ఉందంటున్న అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోకపోవడం గల కారణాలు ఏంటో అర్థం కావడం లేదంటూ అధికారుల నిర్లక్ష్యమా, పర్యవేక్షణ లోపమా లేక పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఖజానాను గండి కొడుతున్న వైనమా అన్నట్టు వ్యవహారం కొనసాగుతుందంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. కాప్రా సర్కిల్ డిప్యూటీ సిటీ ప్లానర్ గా ఉన్న కృష్ణమోహన్ కనుసైగల్లో ఈ అక్రమ నిర్మాణాలు జోరుగా సాగాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ప్రమోషన్ పై ఏసిపి కృష్ణమోహన్ జోనల్ సి పి గా ఉన్నారని దానితో ఇక అక్రమ నిర్మాణదారులకు కావలసినంత సహాయ సహకారాలు అందిస్తారా.? అంటూ స్థానికులు మండిపడుతున్నారు. అరవింద్ డెంటల్ క్లినిక్ పక్కన అక్రమ సెల్లార్ తో నిర్మాణం నైస్ గా జరిగిందని స్థానికులు మండిపడుతున్నారు. ప్రభుత్వానికి ఆదాయం పెంచి అవినీతి అక్రమాలను కట్టడి చేయవలసిన అధికారులు ఇలా మౌనం వహిస్తూ పరోక్షంగా సహకరించడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. జిహెచ్ఎంసి పాలన కొనసాగే వరకు అక్రమ నిర్మాణాల పై చర్యలు అధికారులు తీసుకుంటారా.? లేక గాలికి వదిలేస్తారా.? అన్న ప్రశ్నకు సమాధానం లేకుండా పోతుందని, ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం కోట్లాది రూపాయలు దోపిడికి గురి అవుతున్నాయని, ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకునేల ప్రభుత్వం చర్యలు ఉంటాయా అన్న ప్రశ్నకు సమాధానం ఇవ్వవలసింది ప్రభుత్వమే అంటు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**జోనల్ సిపి స్పందించేనా.?**

కాప్రా సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై జోనల్ సిపి కృష్ణమోహన్ స్పందించాలని గతంలో ఆయన కాప్రా సర్కిల్ ఏసీపీగా ఉన్నప్పుడు అక్రమ నిర్మాణాలు షెడ్లు భారీగా జరిగాయని జరుగుతున్నాయని దీనిపై వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటారా లేక కొత్తగా వచ్చిన డిప్యూటీ కమిషనర్ జోనల్ కమిషనర్లు స్పందించి ఈ అక్రమ నిర్మాణాలను కూల్చివేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.





## రేవంత్ రెడ్డితో

## హిమాచల్ ప్రదేశ్ మంత్రి సమావేశం

### - తెలంగాణ సీఎంపై ప్రశంస



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో హిమాచల్ ప్రదేశ్ విద్యా శాఖ మంత్రి రోహిత్ ఠాకూర్ నేతృత్వంలోని బృందం సమావేశమైంది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో తీసుకువస్తున్న సంస్కరణలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు వివరాలను హిమాచల్ ప్రదేశ్ మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు. 25 ఎకరాల సువిశాల స్థలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఒకేచోట మినీ యూనివర్సిటీ తరహాలో రూ. 200 కోట్లతో రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. జాతీయ విద్యా విధానం తరహాలో త్వరలో తెలంగాణ విద్యా విధానం తీసుకురానున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మల్లేపల్లి ఐటీసీని సందర్శించాలని హిమాచల్ ప్రదేశ్ మంత్రికి ముఖ్యమంత్రి సూచించారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణంపై హిమాచల్ మంత్రి రోహిత్ ఠాకూర్ ఆసక్తి కనబరిచారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యా శాఖ కమిషనర్ యోగితా రాణి, పాఠశాల విద్యా డైరెక్టర్ నవీన్ నికోలస్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**- విద్యా శాఖ ఉన్నతాధికారులకు రేవంత్ రెడ్డి సూచన**

ప్రతి రెండు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒక సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ఆయన విద్యా శాఖ ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఏర్పాట్లపై చర్చ జరిగింది. విద్యార్థులకు నాణ్యమైన బ్రేక్ ఫాస్ట్, లంచ్ అందించాలని ఆదేశించారు. సోలార్ కిచెన్ల ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. బడ్జెట్ కేటాయింపుల్లో యంగ్ ఇండియా స్కూళ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

## ‘అన్వేష’తో 2026కి శ్రీకారం

### - మరో ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధమవుతున్న ఇస్రో



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) 2026 సంవత్సరంలో తన తొలి ప్రయోగానికి సిద్ధమవుతోంది. ఈ నెల 12వ తేదీన ఉదయం 10:17 గంటలకు శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ మొదటి ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్వీ-సీ62 రాకెట్‌ను ప్రయోగించనున్నట్లు ఇస్రో ప్రకటించింది. ఈ ప్రయోగం ద్వారా ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ (ఈఓఎస్-ఎన్1)తో పాటు మరో 15 చిన్న ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టనున్నారు. ఈ మిషన్‌లో ప్రధాన ఉపగ్రహమైన ఈఓఎస్-ఎన్1కు ‘అన్వేష’ అని కూడా పేరు పెట్టారు. వ్యవసాయం, పట్టణ ప్రణాళిక, పర్యావరణ పర్యవేక్షణ వంటి కీలక రంగాలలో దేశ సామర్థ్యాన్ని పెంచడానికి ఈ ఉపగ్రహం ఉపయోగపడనుంది. “రాకెట్, ఉపగ్రహాల అనుసంధాన ప్రక్రియ పూర్తయింది. ప్రయోగానికి ముందు జరగాల్సిన తనిఖీలు కొనసాగుతున్నాయి” అని ఇస్రో ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ ప్రయోగంలో స్పెయిన్‌కు చెందిన ఒక స్టార్టప్ అభివృద్ధి చేసిన ‘కెస్ట్రెల్ ఇనీషియల్ టెక్నాలజీ డెమాన్‌స్ట్రేటర్ల (కెఐడీ) అనే ఒక చిన్న రీ-ఎంట్రీ వాహనాన్ని కూడా పరీక్షిస్తున్నారు. అన్ని ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టిన తర్వాత ఇది భూ వాతావరణంలోకి తిరిగి ప్రవేశించి దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో కూలిపోనుంది. పీఎస్ఎల్వీ రాకెట్‌కు ఇది 64వ ప్రయోగం కాగా, రెండు స్ట్రాప్-ఆన్ మోటార్లు కలిగిన పీఎస్ఎల్వీ-డీఎల్ వేరియంట్‌తో ఇది ఐదో ప్రయోగం. చంద్రయాన్-1, మార్స్ ఆర్బిటర్ మిషన్, ఆదిత్య-ఎల్1 వంటి ఎన్నో ప్రతిష్ఠాత్మక ప్రయోగాలను పీఎస్ఎల్వీ విజయవంతంగా పూర్తి చేసింది. కాగా, గత ఏడాది మే నెలలో చేపట్టిన పీఎస్ఎల్వీ-సీ61 ప్రయోగం సాంకేతిక లోపం కారణంగా విఫలమైన విషయం తెలిసిందే.

## అవగాహన లేకుండా అమరావతిపై

# జగన్ అసత్య ఆరోపణలు

### - ఎన్ని చేసిన అమరావతిని జగన్ అడ్డుకోలేరన్న మంత్రి నారాయణ



అమరావతి (ప్రశ్న న్యూస్) రాజధాని అమరావతి నిర్మాణం ఆగబోదని, వైసీపీ అధినేత జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా అది సాధ్యం కాదని పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. అమరావతిపై జగన్‌కు పూర్తి అవగాహన లేదని, మిడిమిడి జ్ఞానంతో అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. నదీ గర్భంలో నిర్మాణాలు చేపడుతున్నామంటూ జగన్ చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని మంత్రి ఖండించారు. నదీ గర్భానికి, నదీ బేసిన్‌కు మధ్య ఉన్న తేడాను కూడా జగన్ తెలుసుకోలేకపోతున్నారని విమర్శించారు. రైతులు రెండో విడత భూసమీకరణకు స్వచ్ఛందంగా ముందుకు వస్తుండటం చూసి ఓర్వలేకే జగన్ అసూయతో అవాస్తవాలు మాట్లాడుతున్నారని నారాయణ ఆరోపించారు.“ఏ రాష్ట్రానికైనా ఒకే రాజధాని ఉంటుంది. ప్రతి జిల్లాకు జిల్లా హెడ్‌క్వార్టర్ ఉంటుంది. ఈ వాస్తవాన్ని మరిచి జగన్ మాట్లాడుతున్నారు. ఇదే తీరుగా ప్రజలను తప్పుదోవ పట్టిస్తే, ఆయనకు ఇప్పుడున్న 11 సీట్లు కూడా సున్నాకు పడిపోతాయి” అని మంత్రి నారాయణ హెచ్చరించారు. అమరావతి నిర్మాణ ప్రణాళికను వివరిస్తూ, రాబోయే ఏడాదిన్నరలో ట్రంక్ రోడ్లు, రెండున్నరేళ్లలో లేఅవుట్ రోడ్లు పూర్తి చేస్తామని తెలిపారు. మూడేళ్లలో ఐకానిక్ భవనాల నిర్మాణం కూడా పూర్తవుతుందని, రాజధాని పనులు వేగవంతంగా ముందుకు సాగుతున్నాయని ఆయన భరోసా ఇచ్చారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588